www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
12 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:339

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

## పర్యావరణం, పచ్చదనం లేని సమాజాన్ని ఊహించలేం:కేసీఆర్



హైదరాబాద్,విశాలభారతి:

అడవులు, పర్యావరణం, పచ్చదనం లేని సమాజాన్ని మనం ఊహించలేమని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అందుకే తెలంగాణ ఏర్పాటైన తొలినాళ్లలోనే సమతుల్య పర్యావరణం కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని చెప్పారు. ఇప్పుడు దశాబ్ది తెలంగాణలో ఆ సంకల్పం ఫలితాలు చూస్తున్నామని వెల్లడించారు. అడవుల పునరుద్ధరణ, పచ్చదనం పెంపు కోసం ప్రభుత్వం సంకల్పించిన తెలంగాణకు హరితహారం

..మిగతా |2| లో



## బీఆర్ఎస్ లీడర్లకే

### 'దళిత బంధు, బీసీల లక్ష సాయం'

- కమీషన్ల పేరుతో దోచుకుంటున్నరు
- అవినీతి పరుల ఆధారాలు కావాలంటే ఇస్తా
- వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ప్రజా క్షేత్రంలో ఎండగడతామని హెచ్చరిక
- సీఎం కేసీఆర్‌కు ఎంపీ కోమటిరెడ్డి లేఖ

2



## డిగ్రీ కళాశాలల్లో సైబర్ సెక్యూరిటీ కోర్సు

- ప్రవేశపెట్టిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

2

## చంద్రబాబు హౌస్ రిమాండ్ పిటిషన్ పై

# తీర్పు వాయిదా



### ఏసీబీ కోర్టు ఎదుట వాడీవేడిగా వాదనలు

- చంద్రబాబుకు ప్రమాదం పొంచిఉందని లుథ్రా ఆర్గ్యుమెంట్
- జైలే సేఫ్ అని ప్రభుత్వం తరపున వాదనలు
- చివరికి పెండింగ్ లో జడ్జిమెంట్

విశాలభారతి, హైదరాబాద్:

స్కిల్ డెవలప్ మెంట్ స్కామ్ లో టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టై.. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే. కాగా చంద్రబాబుకు ప్రాణహాని ఉందని.. కాబట్టి ఆయనను హౌస్ రిమాండ్ లో ఉంచాలంటూ ఆయన తరఫు లాయర్లు వాదించారు. కాగా సీఐడీ తరఫు లాయర్లు మాత్రం .. చంద్రబాబును హౌస్ రిమాండ్ లో ఉంచాలని ఈ కేసులో ఎక్కడా లేదని వాదించారు. చంద్రబాబు ఆరోగ్యంగా ఉన్నారని.. ఆయనకు రాజమండ్రి సెంట్రల్ జైలులో పటిష్ఠమైన భద్రత ఉందని పేర్కొన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును రేపటికి వాయిదా వేశారు. ఇవాళ ఉదయం నుంచి వాడివేడిగా ఇరు వర్గాల వాదనలు జరిగాయి. సాయంత్రం 4:30 గంటలకు తీర్పు వస్తుందని కూడా ప్రకటించారు కానీ.. చివరి

..మిగతా |2| లో

### సీఐడీ తరపున పొన్నవోలు ఇలా..?

- చంద్రబాబు హౌస్ కస్టడీని సీఐడీ వ్యతిరేకిస్తోంది
- సీఆర్పీసీలో హౌస్ అరెస్ట్ అనేదే లేదు
- చంద్రబాబు ఆరోగ్య కారణాలను పరిశీలించాలి
- సెంట్రల్ జైలులో అన్ని విధాలా భద్రత ఉంది
- చంద్రబాబు ఆరోగ్యంగా ఉన్నారు
- చంద్రబాబు భద్రతపై అన్ని చర్యలు తీసుకున్నాం
- ప్రస్తుతం ఉన్న సెక్యూరిటీ కంటే అదనపు సెక్యూరిటీ పెట్టాం
- సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశాం
- ఇంటికంటే రాజమండ్రి జైలే బెటర్ సేఫ్ ప్లేస్
- చంద్రబాబు పూర్తి ఆరోగ్యం, పూర్తి భద్రత మధ్యే ఉన్నారు
- రక్షణ విషయంలో చంద్రబాబుకు ఎలాంటి ఇబ్బంది ఉండదు
- రాజమండ్రి జైలు చుట్టూ ప్రహరీతో చాలా పటిష్టంగా ఉంటుంది
- ఇక పిటిషనర్ ఆరోగ్యం కోసం 24X7 వైద్యులు అక్కడే ఉంచారు

### లూథ్రా వాదనలు ఇవే..

- చంద్రబాబుకు జైలు సేఫ్ కాదు
- జైలులో ప్రమాదం పొంచి ఉంది
- ఆయన ఇప్పటివరకు ఎన్ఎస్‌జీ భద్రతలో ఉన్నారు
- జైలులో కల్పించిన భద్రతపై అనుమానం ఉంది
- చంద్రబాబును హౌస్ రిమాండ్‌కు ఇవ్వండి
- జైలులో కరుడుకట్టిన నేరగాళ్లు ఉంటారు
- ప్రభుత్వం చంద్రబాబుకు సెక్యూరిటీ తగ్గించింది
- సెక్యూరిటీపై హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ అమలులో ఉంది
- చంద్రబాబుకు కేంద్రం హైసెక్యూరిటీ కల్పించింది
- గౌతమ్ నవలకర్ కేసులో హౌస్ రిమాండ్ ఇవ్వవచ్చు అని సుప్రీం కోర్టు చెప్పిన తీర్పును ఉదహరించిన లూథ్రా

2

### నా స్టేట్ మెంట్ ఆధారంగా కేసు పెట్టడమేంటి?



## బీజేపీ ఓ విషసర్పం

- అన్నాడీఎంకే పాములకు ఆశ్రయం కల్పించే చెత్త
- తమిళనాడు అనే ఇంట్లోకి పాము వస్తోంది
- జాగ్రత్తగా ఉండాలి
- ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలు

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ తన మాటల పదునును రోజురోజుకు పెంచుతున్నారు. తాజాగా ఆయన బీజేపీని ఓ విషసర్పమని పోల్చారు. అన్నా డీఎంకే ఆ పాముకు ఆశ్రయం కల్పించే చెత్తి అని పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ ఒక విష సర్పమని పేర్కొన్న ఆయన.. తమ ప్రతిపక్ష పార్టీ అన్నాడీఎంకేను పాములకు ఆశ్రయం కల్పించే చెత్తతో పోల్చారు. ఆదివారం తమిళనాడులోని నైవేలీలో డీఎంకే

..మిగతా |2| లో

## మరోసారి బీఆర్ఎస్ గెలిస్తే..

# ప్రజల చేతిలో చిప్పే

- తెలంగాణ ఒక కుటుంబం చేతిలో బంది అయ్యింది
- కేసిఆర్ కుటుంబంలో రాష్ట్రం కోసం బలిదానాలు చేశారా
- కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి



హైదరాబాద్,విశాల భారతి:

దేశంలో అత్యంత అవినీతి, నియంతృత్వ పార్టీ బీఆర్ఎస్ అని కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్.. రాష్ట్ర ప్రజల రక్తంతో విమానాలు కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ ఏమైంది..ఒక కుటుంబం చేతిలో బంది అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసిఆర్ కుటుంబంలో రాష్ట్రం కోసం బలిదానాలు చేశారా అని నిలదీశారు. తెలంగాణలో నిజాం పాలన కొనసాగుతుందని కిషన్ రెడ్డి ఆరోపించారు. కవులు, కళాకారులు, జర్నలిస్టులు పోరాడి తెచ్చుకున్న తెలంగాణ.. మజ్లిస్ పార్టీ చేతిలో చిక్కిందని మండిపడ్డారు. కేసిఆర్, అసదుద్దీన్ రాష్ట్రాన్ని పాలిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కు ఓటు స్తే కాంగ్రెస్ కు వేసినట్లేనని.. కాంగ్రెస్ కు ఓటుస్తే మజ్లిస్ కు వేసినట్లేనని చెప్పారు. ఎంఐఎం పార్టీది రజాకార్ల వారసత్వం అని చెప్పారు.

రాష్ట్రంలో మద్యం వేలం డబ్బుతో, ఓఆర్ఆర్ వేలంతో ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి వచ్చిందని కిషన్ రెడ్డి వాపోయారు. మరో సారి బీఆర్ఎస్ గెలిస్తే ప్రజల చేతిలో కేసీఆర్ చిప్ప పెట్టడం ఖాయమన్నారు. రాష్ట్రాన్ని రక్షించుకోవాలంటే బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ లో గెలిచిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లో చేరారని..వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేస్తే..గెలిచిన వాళ్లంతా మళ్లీ బీఆర్ఎస్ లో చేరుతారని జోస్యం చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే బీజేపీతోనే సాధ్యమని కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. తెలంగాణ ప్రజలు ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తామన్నారు. కుటుంబ పాలన లేకుండా చేస్తామని చెప్పారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో రాష్ట్రం కోసం పని చేసే పార్టీకి ఓటు వేయాలా... కుటుంబ పార్టీకి ఓటు వేయాలా ప్రజలు ఆలోచన చేయాలన్నారు.



## గద్వాల ఎమ్మెల్యేకు ఊరట

- హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే
- ఎన్నికల సంఘం, ప్రతివాదులకు నోటీసులు జారీ

2

## డాక్టర్ల తయారీలోనూ తెలంగాణ

# నెంబర్ వన్

### చంద్రబాబు హయాంలో ఐటీ ఐటీ..

- కేసీఆర్ ప్రభుత్వంలో ఐటీతో పాటు అగ్రికల్చర్
- రాష్ట్రంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయి
- డాక్టర్ల తయారీలోనూ తెలంగాణ ఇప్పుడు నంబర్‌వన్
- మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్,విశాలభారతి:


పాలనాదక్షత కలిగిన నాయకుడు ఉంటే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో చెప్పేందుకు.. తెలంగాణనే నిదర్శనమని మంత్రి హరీశ్‌రావు గుర్తుచేశారు. సిద్దిపేటతో పాటు రాష్ట్రంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణది మొదటిస్థానంలో ఉందని పేర్కొన్నారు. ఇంతకు ముందు పంజాబ్, హరియాణా ఉండేదని.. ఇప్పుడు వాటిని దాటవేసి రాష్ట్రం నంబర్‌వన్ స్థానంలో ఉందని తెలిపారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ల తయారీలోనూ తెలంగాణ ఇప్పుడు నంబర్‌వన్ స్థానంలో ఉన్నట్లు ఆయన వివరించారు. రాష్ట్రంలో ప్రతిలక్ష జనాభాకు

..మిగతా |2| లో

# బీఆర్ఎస్ లీడర్లకే 'దళిత బంధు, బీసీల లక్ష సాయం'

- కమీషన్ల పేరుతో దోచుకుంటున్నరు
- అవినీతి పరుల ఆధారాలు కావాలంటే ఇస్తా
- వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ప్రజా క్షేత్రంలో ఎండగడతామని హెచ్చరిక
- సీఎం కేసీఆర్‌కు ఎంపీ కోమటిరెడ్డి లేఖ




MEMBER OF PARLIAMENT
LOK SABHA - BHONGIR
MEMBER
Standing Committee on Coal and Steel
Consultative Committee on Finance

Date: 11/09/2023

Yours Sincerely,
Komatireddy Venkat Reddy

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
దళిత బంధు, బీసీ బంధులో కమీషన్ల పేరుతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న దోపిడీ గురించి చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు భువనగిరి ఎంపీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం లేఖ రాశారు. అధికార పార్టీకి చెందినవారికే దళిత బంధు, బీసీ బంధు అందిస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులకే దళిత బంధు ఇస్తున్నారని కోమటిరెడ్డి ఆరోపించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో తిప్పర్తి మండలంలో దళితబంధు లబ్దిదారుల జాబితా పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుందని పేర్కొన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలో 566 దళిత కుటుంబాలకు గాను 12 మందికి దళిత బంధు ఇస్తే, అది కూడా బీఆర్ఎస్ పార్టీ వాళ్లకే ఇచ్చారని వివరించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో మరీ దారుణంగా 30 శాతం కమీషన్ తీసుకుని దళిత బంధు, బీసీ బంధు యూనిట్లు మంజూరు చేశారని కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వసూళ్లు ఎటు వెళుతున్నాయో, ఎవరికి చేరుతున్నాయో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. "అవినీతికి పాల్పడితే కన్నబిడ్డ అని కూడా చూడను అని మీరు చెబుతుంటారు. ఇప్పుడు నా వద్ద ఉన్న వివరాలు మీకు అందిస్తాను. అవినీతిపరులపై చర్యలు తీసుకోండి. మేం కూడా దీనిపై న్యాయపరంగా పోరాటం చేస్తాం. మీకు ప్రజల్లో మంచి పేరు ఉంది. కానీ ఈ కమీషన్ల వ్యవహారంతో చెడ్డపేరు వస్తుంది. దీనిపై త్వరగా స్పందించి అవినీతికి అడ్డుకట్ట వేయండి. లేకపోతే ప్రజాక్షేత్రంలో ఎండగడతాం" అంటూ కోమటిరెడ్డి తన లేఖలో పేర్కొన్నారు.

# పర్యావరణం, పచ్చదనం లేని సమాజాన్ని ఊహించలేం:కేసీఆర్

మొదటిపేజీ తరువాయి

కార్యక్రమానికి అన్ని వర్గాల మద్దతు లభించటంతో నేడు మనం అద్భుతమైన ఫలితాలను చూస్తున్నామని తెలిపారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అడవుల రక్షణ కోసం ఆత్మార్పణం చేసిన అమరులకు సీఎం కేసీఆర్ శ్రద్ధాంజలి ఘటించారు. హైదరాబాద్ లాంటి కాంక్రీట్ కీకారణ్యంలో కూడా ఊహించనంత పచ్చదనం పెరగడంతో అంతర్జాతీయ ఉద్యానవన ఉత్పత్తిదారుల సంఘం అందించే వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డ్ 2022 హైదరాబాద్‌కు దక్కిందన్నారు. అభివృద్ధి ఎంత సాధించినా, సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా ప్రకృతి పరిరక్షణ మన ప్రాథమిక ధ్యేయమని స్పష్టం చేశారు. పర్యావరణ పరంగా తగిన రక్షణ చర్యలు చేపట్టని ఫలితమే గ్లోబల్ వార్మింగ్ రూపంలో చూస్తున్నామని వెల్లడించారు. అందుకే మనతోపాటు, భవిష్యత్ తరాలు కూడా ఈ పుడమిపై జీవించే హక్కును కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఈ దిశగా అటవీ శాఖ చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసనీయమని చెప్పారు.

హరిత తెలంగాణ కోసం మన లక్షిత పచ్చదనం 33 శాతం సాధించేదాకా కలిసికట్టుగా పనిచేద్దామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇదే సమయంలో అటవీ రక్షణ కోసం కార్యదీక్షతో పనిచేసిన అధికారులు, సిబ్బంది 22 మంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని, వారి అంకితభావం మనందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. అడవుల రక్షణ కోసం ఆత్మార్పణం చేసిన అమరులకు హృదయ పూర్వక శ్రద్ధాంజలి ఘటించారు. వారి ఆశయాలు సజీవంగా ఉండాలంటే ప్రభుత్వం అమలు చేస్తున్న 'జంగల్ బచావోజంగల్ బడావో' నినాదాన్ని చిత్తశుద్ధితో మనం అమలు చేయాలన్నారు. సమాజంలోని ప్రతీ ఒక్కరూ ఆ దిశగా ప్రతిజ్ఞ తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

# బీజేపీ ఓ విషసర్పం

మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యే సభా రాజేంద్రన్ ఇంట్లో జరిగిన ఓ వివాహ వేడుకలో ఉదయనిధి ఈ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎంపీ, డీఎంకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఏ.రాజా ప్రధాని మోదీని పాముతో పోల్చిన కొన్ని రోజుల తర్వాత ఉదయనిధి ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. "మీ ఇంట్లోకి ఒక పాము వచ్చిందంటే, దాన్ని బయటపడేసినంత మాత్రాన సమస్య పరిష్కారం అవ్వదు. అది మీ ఇంటి చుట్టూ ఉండే చెత్తలో దాక్కోవచ్చు. మీరు ఆ చెత్తని తీసేంతవరకు.. ఆ పాము మీ ఇంట్లోకి వస్తూనే ఉంటుంది" అని చెప్పారు. ఇంకా ఆయన మాట్లాడుతూ.. "ఈ వ్యవహారాన్ని ప్రస్తుత పరిస్థితితో పోల్చి చూస్తే, తమిళనాడు రాష్ట్రం మన ఇల్లు. విష సర్పం బీజేపీ అయితే, అన్నాడీఎంకే దానికి ఆశ్రయం కల్పించే చెత్త. ఆ చెత్తను తొలగిస్తే తప్ప విష సర్పాన్ని దూరం చేయలేరు. బీజేపీ పార్టీ నుంచి విముక్తి పొందాలంటే.. ముందుగా అన్నాడీఎంకే పార్టీని తొలగించాల్సి ఉంటుంది" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# గద్వాల ఎమ్మెల్యేకు ఊరట

- హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే
- ఎన్నికల సంఘం, ప్రతివాదులకు నోటీసులు జారీ



**హైదరాబాద్,విశాలభారతి:** బీఆర్ఎస్‌కు చెందిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి ఊరట లభించింది. ఆయన ఎన్నిక చెల్లదంటూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఎన్నికల సంఘం, ప్రతివాదులకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. డీకే అరుణను ఎమ్మెల్యేగా గుర్తిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. ఈమేరకు గెజిట్ విడుదల చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఈసీ ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసులో తన వాదనలు కూడా వినాలని డీకే అరుణ సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే బ్యాంకు ఖాతాలు వెల్లడించకపోవడం తప్పేనని కృష్ణమోహన్ రెడ్డి న్యాయవాది అంగీకరించారు. వాదనలు విన్న సుప్రీంకోర్టు.. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. కాగా, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల నుంచి భారాస (తెరాస) అభ్యర్థిగా కృష్ణమోహన్‌రెడ్డి, కాంగ్రెస్ తరఫున డీకే అరుణ (ప్రస్తుతం భాజపాలో ఉన్నారు) పోటీ చేశారు. కృష్ణమోహన్‌రెడ్డికి 1,00,057, అరుణకు 71,612 ఓట్లు వచ్చాయి. అఫిడవిట్‌లో తప్పుడు వివరాలు సమర్పించారని, ఆయన ఎన్నికను రద్దు చేసి తనను ఎమ్మెల్యేగా ప్రకటించాలని కోరుతూ ఆమె హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం.. కృష్ణమోహన్‌రెడ్డి ఎన్నికల చెల్లదంటూ తీర్పు ఇచ్చింది.

# రాష్ట్రంలో నిరంకుశ పాలన నడుస్తుంది

- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారు
- కేసీఆర్‌కు రూ. లక్షల కోట్లు ఎక్కడివి
- బీజేపీ ప్రచార కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**హైదరాబాద్,విశాలభారతి:** రాష్ట్రంలో నిరంకుశ పాలన నడుస్తుందని బీజేపీ ప్రచార కమిటీ ఛైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వంపై తిరగబడినా.. అధికార పార్టీ నాయకులను ప్రశ్నించినా.. అక్రమ అరెస్టులు, పోలీసులతో దాడులకు తెగబడుతున్నారని ఆరోపించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ ప్రవేశాల్లో అవినీతి, అక్రమాలు జరిగాయని విద్యార్థి సంఘాలు నిలదీస్తే.. పోలీసులతో దాడికి పాల్పడటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాలు చేస్తున్న దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన ఈటల.. పోలీసుల వైఖరిని నిరసిస్తూ విద్యార్థులు తలపెట్టిన రేపటి బంద్‌కు మద్దతిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్న కేయూ వీసీని భర్తరఫ్ చేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని తెలిపిన ఆయన.. కేసీఆర్ పాలనలో విశ్వవిద్యాలయాలు నిర్వీర్యం అయ్యాయని మండిపడ్డారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఉద్యమం మొదలైందని వ్యాఖ్యానించారు. అన్ని విద్యార్థి సంఘాలు ఒక్కటిగా కలిసి రావడం శుభ పరిణామం అని స్పష్టం చేశారు.

డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉంది..: టీఆర్ఎస్ పార్టీ ఆరంభం సమయంలో రూ.లక్ష కూడా లేని కేసీఆర్‌కు.. నేడు రూ. లక్షల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని ఈటల సవాల్ విసిరారు. తొమ్మిదేళ్లకు ముందు కేసీఆర్ మాటలు.. తొమ్మిదేళ్ల తర్వాత కేసీఆర్ మాటలను తెలంగాణ ప్రజలు బేరీజు వేసుకోవాలని సూచించారు. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన సొమ్మును కేసీఆర్ సొంతానికి వాడుకుంటున్నారని ఆరోపించారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల మహా సమ్మేళనంలో ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్, దళితబంధు వంటి పథకాల పేరుతో నిరుపేదలను మోసం చేస్తూ అధికారాన్ని అనుభవిస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉందని ఈటల అభిప్రాయపడ్డారు.




# డిగ్రీ కళాశాలల్లో సైబర్ సెక్యూరిటీ కోర్సు

- ప్రవేశపెట్టిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్,విశాలభారతి:** ఉపాధికి, సమాజానికి అవసరమయ్యే కొత్త కోర్సులను భవిష్యత్తులో ప్రవేశపెడతామని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. డిగ్రీ స్థాయిలో సైబర్ సెక్యూరిటీ కోర్సును మంత్రి ప్రవేశపెట్టారు. ఉన్నత విద్యలో మూల్యాంకన పద్ధతులపై సిఫార్సులతో ఐఎస్బీ రూపొందించిన నివేదికను ఆమె ఆవిష్కరించారు. బోధన మూస పద్ధతిలో కాకుండా.. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునికంగా ఉండాలన్నారు. మూల్యాంకనంపై ఐఎస్బీ ఇచ్చిన సిఫార్సులను అధ్యయనం చేసి అమలు చేయాలని ఉన్నత విద్యా మండలికి సూచించారు. సైబర్ నేరాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించి ఎదుర్కొనేలా సైబర్ సెక్యూరిటీ కోర్సును రూపొందించినట్లు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ వంటి సంప్రదాయ డిగ్రీలోని.. నాలుగో సెమిస్టర్లో సైబర్ సెక్యూరిటీ కోర్సును నాలుగు క్రెడిట్లతో ఈ ఏడాది నుంచే అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్, ఐఎస్బీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు సబబు కాదు

- ఎఫ్ఐఆర్‌లో పేరు చేర్చకుండా అరెస్టు చేయడం సరికాదు
- ఎంపీ లక్ష్మణ్



**హైదరాబాద్,విశాలభారతి:** మాజీ ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును భాజపా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ తప్పుబట్టారు. ఈ మేరకు దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. 'చంద్రబాబు అరెస్టు తీరును భాజపా తప్పుపడుతోంది. ఎలాంటి వివరణ అడగకుండా చంద్రబాబును అరెస్టు చేశారు. చంద్రబాబు అరెస్టు సబబు కాదు. ఎఫ్ఐఆర్‌లో పేరు చేర్చకుండా అరెస్టు చేయడం సరికాదు' అని చెప్పారు. మరోవైపు తెలంగాణలో నవంబర్ లేదా డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని లక్ష్మణ్ తెలిపారు. మార్చి లేదా ఏప్రిల్‌లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. 'జమిలి ఎన్నికలు జరిపేందుకు సన్నాహాలు వేగంగా జరుగుతున్నాయి. ఎప్పుడు కార్యరూపం దాల్చుతాయో మాజీ రాష్ట్రపతి నివేదిక వచ్చాక స్పష్టత వస్తుంది. పార్లమెంట్‌లో బిల్లు పెట్టి అందరి అభిప్రాయాన్ని తీసుకున్న తర్వాతే నిర్ణయం ఉంటుంది. భారాస అవినీతి పాలనకు వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు చరమగీతం పాడుతారు. యువతను ఆగంపట్టించి గారడీ చేస్తున్నారు. 3 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే వాటిని భర్తీ చేయకుండా దగా చేశారు. వచ్చే ఎన్నికల్లో ఓటుతో కేసీఆర్‌కు యువత బుద్ధి చెబుతారు. కేసీఆర్ ప్రభుత్వం 30 లక్షల మందికి నిరుద్యోగ భృతి బాకీ పడింది. కేసీఆర్‌కు రాజకీయ కొలువుల భర్తీపై ఉండే శ్రద్ధ ఉద్యోగాల భర్తీపై లేదు. యువరాజు పేపర్ లీకేజీ అంశంలో రాజీనామా చేయకుండా ఒకరిద్దరిపై నెపం నెట్టి తప్పించుకున్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాటాన్ని భాజపా ఉద్ధృతం చేసింది. ఈ నెల 13న జాబ్ కాలెండర్ విడుదల, ఖాళీల భర్తీ చేయాలంటూ 24 గంటలపాటు దీక్ష చేపట్టనున్నాం. 13న ఇందిరా పార్కు వేదికగా 11 గంటలకు దీక్ష ప్రారంభం అవుతుంది. యువత పెద్దసంఖ్యలో హాజరై దీక్షను విజయవంతం చేయాలి. సెప్టెంబర్ 17న ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని పేద ప్రజలకు కానుకగా ఇవ్వబోతున్నాం' అని ఎంపీ లక్ష్మణ్ వెల్లడించారు.

# డాక్టర్ల తయారీలోనూ తెలంగాణ నెంబర్ వన్

మొదటిపేజీ తరువాయి

22 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయని వెల్లడించారు. కర్ణాటక, మహారాష్ట్ర, దిల్లీ, పంజాబ్, గుజరాత్లో కరెంట్ కోతలు ఉన్నాయని.. కానీ తెలంగాణలో కరెంట్ కోతలు లేవని వివరించారు. ప్రతిపక్షాలు తిట్లలో పోటీ పడితే.. తాము అభివృద్ధిలో పోటీ పడుతున్నామని చెప్పారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఐటీ ఐటీ అని మాత్రమే అనేవారని.. కానీ ఇప్పుడు కేసీఆర్ హయాంలో ఐటీతో పాటు వ్యవసాయంలోనూ వృద్ధి చెందిదని వివరించారు. ఐటీ ఉత్పత్తుల్లో తెలంగాణ నంబర్‌వన్‌గా ఉందని హరీశ్రావు వ్యాఖ్యానించారు.

ఐటీలో 2014కు ముందు 3.50 మంది లక్షల ఉద్యోగాలు చేసేవారని .. కానీ ఇప్పుడు 10 లక్షల మంది ఉపాధి పొందుతున్నారని హరీశ్రావు వివరించారు. 3 శాతం జనాభా ఉన్న తెలంగాణకు.. పల్లెలో 38 శాతం ఉత్తమ గ్రామాలుగా అవార్డులు వచ్చాయని పేర్కొన్నారు. 28 శాతం పట్టణాలకు అవార్డులు వచ్చినట్లు తెలిపారు. మిషన్ భగీరథ, ఉత్తమ ఆసుపత్రులు, వైద్యం, ఇలా తదితర రంగాల్లో అవార్డులు వచ్చాయని హరీశ్రావు వెల్లడించారు. ఈ క్రమంలోనే దిల్లీలో అవార్డులు ఇస్తారని.. గల్లీలో తిడతారని హరీశ్రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లాలో హార్టికల్చర్ యూనివర్సిటీ, అటవీ విశ్వవిద్యాలయంను ఏర్పాటు చేసుకున్నామని గుర్తుచేశారు. సిద్దిపేట మెడికల్ హబ్గా మారుతుందని.. 1000 పడకల ఆసుపత్రిని త్వరలోనే ప్రారంభిస్తామని హరీశ్రావు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో హరీశ్రావు ఉద్యమ స్ఫూర్తితో పోరాడే వారని.. ఇప్పుడు అభివృద్ధిలో కూడా అదే తపనతో చేస్తున్నారని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాలలో 1,000 గురుకులాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు వెళ్తుందని సబితా ఇంద్రారెడ్డి వివరించారు.



# నాయి బ్రాహ్మణ ఆత్మగౌరభవనానికి శంకుస్థాపన

- తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్
- ఆత్మ గౌరవ భవనాలతో బీసీలలో ఆత్మాభిమానం నింపింది కేసిఆరే.

**హైదరాబాద్,విశాలభారతి:** నాయి బ్రాహ్మణ భవన డాక్టర్ వకుళాభరణం భూమి పూజ చేసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఆత్మ న్యూనతను వదిలి ఆత్మాభిమానంతో బతికే దిశగా బీసీ వర్గాలలో సీఎం కేసీఆర్ ఆత్మగౌరవంను పెంపొందిస్తూ ఉన్నారని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. కులభవనాల నిమిత్తం వేలాది కోట్ల విలువ చేసే ఖరీదైన స్థలాలను ఉచితంగా కేటాయించి ,నిర్మాణాలకు కూడా కోట్ల రూపాయల మంజూరు చేయటం, సీఎం కేసీఆర్ సామాజిక న్యాయ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు .సోమవారం నాడు స్థానిక అబ్దుల్లాపూర్ మెట్ మండలం బాటసింగారం గ్రామ పరిధిలో నాయి బ్రాహ్మణ, మంగలి కులస్తులకు ప్రభుత్వం కేటాయించిన రెండు ఎకరాల స్థలంలో ఆత్మగౌరవ భవనం కై భూమి పూజ చేసి, శిలాఫలకంకు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు శంకుస్థాపన చేశారు. కార్యక్రమం సమన్వయకర్తగా ట్రస్ట్ చైర్మన్ అశోక్, వైస్ చైర్మన్ ఎం సూర్య నారాయణ, రాచమల్ల బాలకిషన్, పెందుర్తి శ్రీనివాస్, కే .కృష్ణ ,గడల నాగరాజు, ఎం లింగం ,ఎల్ సుధాకర్, బి చంద్రశేఖర్,ఏ.సూర్య నారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ వకుళాభరణం ప్రసంగిస్తూ పరిపాలకుడికి సమాజం పట్ల దార్శనికత ఉంటే ప్రజలు గొప్పగా జీవించగలుగుతారన్నారు. ఇక్కడ సీఎం కేసీఆర్ సామాజిక న్యాయ దృష్టి తో చేస్తున్న కృషి గొప్పదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను రూపొందించి తెలంగాణలో అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు. బీసీలు సంఘటితంగా ఉంటూ సంక్షేమ పథకాలతో అభివృద్ధిలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాయి బ్రాహ్మణ సహకార సంఘ సమాఖ్య లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ విమలాదేవి. అబ్దుల్లాపూర్ మెంట్ తహసిల్దార్ రవీందర్ దాత్. సూపర్డెంట్ అబ్దుల్ బాసిత్. నాయి బ్రాహ్మణ నాయకులు రసమల్ల బాలకృష్ణ. దుగ్యాల అశోక్ కుమార్. అన్నం దాస్ చంద్రశేఖర్. గడల రాజు. కంది సూర్యనారాయణ. డాక్టర్ రాహుల్ సుదర్శన్. పెంబర్తి శ్రీనివాస్. చెన్నారం మల్లేశం. శ్రీధర్ మురహరి. శ్రీనివాస్. చెన్నారం సాయికిరణ్. చేర్యాల రాకేష్. అశోక్. వినోద్ కుమార్. ఆనంద్. పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు

# ..తీర్పు వాయిదా

మొదటిపేజీ తరువాయి

నిమిషంలో మళ్లీ ఇరువర్గాల నుంచి వాదనలను వినాల్సి వచ్చింది. దీంతో తీర్పును వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు. కోర్టు తీర్పుపై రేపటి వరకూ సస్పెన్షన్ కొనసాగనుంది.

ఇవాళ ఉదయం నుంచి కస్టడీ విషయమై వాదనలు జరిగాయి. ఇరువర్గాల వాదనలను విన్న తర్వాత.. నిశితంగా పరిశీలించి న్యాయమూర్తి ఇలా తీర్పు వెలువరించారు. సీఐడీ తరఫున ఏజీ శ్రీరామ్, పొన్నవోలు సుధాకర్ రెడ్డి చంద్రబాబు తరఫున ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత హౌస్ కస్టడీ ఎందుకివ్వాలి..? అని ఇదివరకటి హౌస్ కస్టడీ కేసులు ఏంటి..? అని న్యాయమూర్తి క్లారిఫికేషన్ కోరగా.. దీంతో మళ్లీ లూథ్రా, పొన్నవోలు ఇద్దరూ వాదనలు వినిపించాల్సి వచ్చింది. ఈ వాదనలతో తీర్పు మరింత ఆలస్యమైంది. ఇవాళ ఏ సమయం అయినా సరే తీర్పు వస్తుందని అనుకున్నప్పటికీ ఆఖరికి వాయిదా వేస్తూ న్యాయమూర్తి నిర్ణయం తీసుకున్నారు. ఇవాళ ఉదయం నుంచి ఉత్కంఠ సాయంత్రం వరకూ కొనసాగింది. ఆఖరికి అది సస్పెన్షన్‌గా మిగిలిపోయింది.

## నా స్టేట్ మెంట్ ఆధారంగా కేసు పెట్టడమేంటి?

### రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పీవీ రమేశ్



**విశాలభారతి, ఏపీ బ్యూరో:** తన స్టేట్ మెంట్ ఆధారంగా ఏపీ సీఐడీ అధికారులు చంద్రబాబు మీద కేసు పెట్టడం ఏమిటని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పీవీ రమేశ్ ప్రశ్నించారు. ఈ కేసుపై గతంలో ఆయన సీఐడీకి లిఖితపూర్వక సమాధానాలు ఇచ్చారు. తాజాగా తెదేపా అధినేత చంద్రబాబు అరెస్ట్ తదితర పరిణామాల నేపథ్యంలో పీవీ రమేశ్ స్పందించారు. 'నా వాంగ్మూలంతోనే చంద్రబాబును అరెస్ట్ చేశారనడం హాస్యాస్పదం. నేను అప్రూవర్‌గా మారారనే ప్రచారం అవాస్తవం. అసలు ఫైలే లేకుండా కేసులు ఎలా పెడతారు? స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఆర్థికశాఖ ఏ తప్పూ చేయలేదు. సీఐడీ తీరుపై అనుమానం కలుగుతోంది. నేను చెప్పింది సీఐడీ తనకు అనుకూలంగా మార్చుకుందని నా అనుమానం. గతంలో నిధులు విడుదల చేసిన వారిలో కొందరి పేర్లు కేసులో లేవు. స్కిల్ డెవలప్‌మెంట్ ఎండీ, కార్యదర్శి పాత్రే ప్రధానం.. వారి పేర్లు ఎందుకు లేవు?



# పేకాట రాయుళ్ల అరెస్ట్

**ఆర్మూర్, విశాల భారతి:**ఆర్మూర్ మండలం ఫతేపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి పేకాట ఆడుతున్న 8 మంది పేకాట రాయుళ్లను టాస్క్ ఫోర్స్ సిఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో పేకాట స్థావరంపై దాడి చేసి పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న 26వేల 900 రూపాయలను, 8 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిని ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగాధర్ కు అప్పజెప్పారు. వీరిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పేకాట నిర్వాహకులపై చర్యలు తీసుకోకపోవడంతో పేకాట స్థావరాలు జోరుగా నడుస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. కొందరు పేకాటనే పనిగా ఎంచుకొని స్థావరాలు ఏర్పాటు చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.





# అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె..

**బాల్కొండ, విశాల భారతి:**అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలని బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ సెక్టార్ ఇన్చార్జిలు గంగాలక్ష్మి, ప్రమీల కోరారు. భీమ్‌గల్ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు నిరవధిక సమ్మెను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాలి చాలని జీతంతో రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసరాలతో కుటుంబ పోషణ భారంగా మారుతుందన్నారు. అందుకే అంగన్వాడీ టీచర్లకు నెలకు రూ.26వేలు, హెల్పర్లకు రూ. 19వేలు జీతం చెల్లించాలని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10లక్షలు, హెల్పర్లకు 5లక్షలు ప్రకటించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగులు శాంతియుతంగా సమ్మె చేస్తుంటే ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు అంగన్వాడీ కేంద్రాల్లో తాలాలు పగలగొట్టి సెంటర్లు ధ్వంసం చేస్తున్నారని పోలిస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు.

**సమ్మెపై భీమ్‌గల్ సిడిపివో సుధారాణి వివరణ**

సమ్మెకు ముందే అంగన్వాడీ ఉద్యోగులతో చర్చలు జరిపారని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు సమ్మె చేస్తున్నారు కాబట్టి లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తాము, పంచాయతీ కార్యదర్శులు వెళ్లి అంగన్వాడీ సెంటర్ల తాలాలను తీశామని అన్నారు. సమ్మె ఇలాగే కొనసాగితే కార్యదర్శిలకు, వివోఎలకు ఇన్చార్జి ఇచ్చి సెంటర్లను నడపడం జరుగుతుందని తెలిపారు



## అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె

**ఆర్మూర్, విశాల భారతి:**ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంగన్వాడీ ఉద్యోగులు సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. పలు పార్టీల నాయకులు సంఘుభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు రమేష్ బాబు మాట్లాడుతూ.. అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. దీంతోపాటు అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



# ఘనంగా పోచమ్మ అమ్మవారి బోనాలు

**ఆమనగల్లు, విశాల భారతి:**కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ పోచమ్మ అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు అభిషేక కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహారెడ్డి పోచమ్మ దేవాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అభిషేకానంతరం స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి సతీమణి నవనీతతో తొలి బోనాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దశరథ్ నాయక్, స్థానిక ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్, చైర్మన్ వెంకటేష్, ఉత్సవ కమిటీ చైర్మన్ సత్యం, సభ్యులు రాములు, మల్లేష్ గౌడ్, రామచంద్రనాయక్, ఉపసర్పంచ్ రామకృష్ణ ,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి శాంతి కమిటీ సమావేశం





**ధర్పల్లి, విశాలభారతి:** ఈనెల 18వతేదీన వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా ధర్పల్లి మండల కేంద్రంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో వినాయక మండపాల కమిటీ సభ్యులను, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో సిఐ సైదా శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా జరపాలని, డీజే లాంటివి పెట్టకుండా భజనలతో శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. అందరూ ఈ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ధర్పల్లి మండల ప్రజలకు, వినాయక మండపాలు నిర్వహించే సభ్యులకు, గ్రామ అభివృద్ధి కమిటీలకు తెలియజేశారు. ఈ సమావేశంలో ధర్పల్లి ఎస్సై వంశీకృష్ణా రెడ్డి, ఏఎస్ఐ. ప్రసాద్, వి డి సి చైర్మన్ అర్గుల రాజేశ్వర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం..

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గంలోని శాటిలైట్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షునిగా వై.మురళి, ఉపాధ్యక్షునిగా పులి సాయిరాం, ప్రధాన కార్యదర్శిగా జి.హరీష్ కుమార్, క్యాషియార్ గా ఏ.సంతోష్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా రాజ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే శ్రీనివాస్, ప్రకాష్, రమేష్, శ్యామ్, బ్రహ్మ, వేణు గోపాల్, సురేష్, యాదగిరి, రవికాంత్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.



# మహిళా సంఘాల కార్యక్రమాలపై సెంట్రల్ టీం సభ్యులు సంతృప్తి

**బాల్కొండ, విశాల భారతి:**భరత్ దర్శన్ కార్యక్రమంలో భాగంగా సెంట్రల్ సెక్రెటరీ విభాగానికి సంబంధించిన ఐదుగురు అసిస్టెంట్ సెక్షన్ ట్రేయిని అధికారులు సోమవారం బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం పిప్రి గ్రామంలోని ఐకెపి మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐకెపి మహిళా సంఘం ద్వారా రుణాలు ఎలా అమలవుతున్నాయో సంఘ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామ సంఘాల ద్వారా, బ్యాంకు లోన్ ద్వారా అప్పులు తీసుకొని నడిపిస్తున్న బట్టల షాపులు, కిరాణా షాపుల వారిని సెంట్రల్ టీం సభ్యులు పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఐకెపి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ అధికారులు, ఎపియం కుంట శ్రీనివాస్, ఎపివొ నర్సయ్య, ఐకేపీ సీసీ గడలా రఘుపతి, సర్పంచ్ ప్రవీణ్, ఎంపీటీసీ అరిగెల సరితాస్వామి, ఉపసర్పంచ్ రవీందర్, సెక్రటరీలు శేఖర్, హేమ, కరోబార్ ముత్తన్న పాల్గొన్నారు.



# కాలువ నిర్మాణానికి భూమి పూజ

**సైదాపూర్, విశాల** భారతి:మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి ముందు మురికి కాలువ నిర్మాణానికి స్థానిక సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు చందా శ్రీనివాస్ సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్టిఎఫ్ నిధుల నుండి 5 లక్షల రూపాయలను కాలువ నిర్మాణానికి కేటాయించిన స్థానిక ఎమ్మెల్యే వొడితేల సతీష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. సైదాపూర్ గ్రామ అభివృద్ధి కోసం ఎప్పుడు అడిగితే అప్పుడు నిధులు మంజూరు చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మి కాంతారావు, స్థానిక ఎమ్మెల్యే ఓడితల సతీష్ కుమార్ కు సైదాపూర్ గ్రామ ప్రజలు అండదండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం కార్యదర్శి కాయిత రాములు, ఏఈ యాదగిరి, సింగిల్ విండో డైరెక్టర్ బొమ్మ గాని రాజు, వార్డు సభ్యులు అనిల్, బిఆర్ఎస్ నాయకులు నవీన్ కుమార్, పైడిపల్లి నరేష్, పూనమ్ కొమురయ్య, ఎండి రఫీ, మద్దేల నిఖిల్, గాదపాక కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజానికి గురువులే దిశ నిర్దేశకులు

**రిటైర్డ్ ఆర్ జె డి లక్ష్మారెడ్డిసామాజిక సారథి**

**ఆమనగల్లు, విశాల భారతి:**లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారి ఆధ్వర్యంలో కడ్తాల్ బటర్ఫ్లై సిటీలోని క్లబ్ హౌస్ లో ఉపాధ్యాయులకు సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జెడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని.. నేటి బాలలే రేపటి పౌరులని ఆయన అన్నారు సమాజంలో యువతకు దిశా నిర్దేశకులు ఉపాధ్యాయులే అని.. నవ సమాజాన్ని నిర్మించడానికి ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉంటుందన్నారు. సమాజంలో గురువు స్థానం చాలా పెద్దదని.. ఆ గురువుల బాధ్యత తెలియడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ ఐదున సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 22 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సన్మానించినట్లు క్లబ్ అధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్సిఎఫ్ ఏరియా లీడర్ జి చెన్న కిషన్ రెడ్డి, స్పెషల్ గెస్ట్ బటర్ఫ్లై సిటీ రమేష్, ఎంఈఓ సర్దార్ నాయక్, క్లబ్ అధ్యక్షులు ఆచారం వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, క్లబ్ పి ఆర్ ఓ పాషా, క్లబ్ జిల్లా చైర్మన్లు జూలూరి రమేష్, కండే ఓంకారం, సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, లయన్స్ క్లబ్ సంయుక్త కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# 'తుమ్మల'తో పొదెం వీరయ్య భేటీ

- **జిల్లాలో హాట్ హాట్‌గా చర్చ**

**భద్రాచలం, విశాల భారతి:**దమ్మపేట మండలంలోని గండుగులపల్లిలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో సోమవారం డీసీసీ ప్రెసిడెంట్ , భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆయనతో భేటీ అయ్యారు. వీరిద్దరి భేటీ రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. అపారమైన రాజకీయ అనుభవంతో రాజకీయ దురంధరుడిగా పేరున్న.. తుమ్మల నాగేశ్వరావుని వీరయ్య కలవడం ఒకింత రాజకీయ పార్టీల చర్చ మొదలైంది. తుమ్మల అడుగులు ఎటువైపు అనే దానిమీద ఇంతకాలం చర్చనీయాంశంగా మారింది .ఇప్పుడు తుమ్మల నాగేశ్వరరావు ఎక్కడ నుంచి పోటీ చేస్తారు? అనే చర్చ హాట్ టాపిక్ గా మారింది. తనదైన శైలిలో జిల్లాలో గెలుపోటములు శాసించే సత్తా ఉన్న వ్యక్తి తుమ్మల నాగేశ్వరావు ని విస్మరిండం బీఆర్ఎస్హైకమాండ్ తప్పు చేసిందని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో తుమ్మల నాగేశ్వరరావు క్రియాశీలకమైన పాత్ర ఉంటుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నారు.

# భద్రాచలం శివారులో కాలిన మృతదేహం

- **తల్లి హత్య చేసి ఉంటుందని అనుమానం?**



**భద్రాచలం, విశాల భారతి:**భద్రాచలం సరిహద్దు ప్రాంతంలో రాజుపేటకు ఆనుకొని ఉన్న ఎటపాక మండలం తుమ్మల నగర్ అడివిలో ఒక యువకుడి కాలిన మృతదేహం చుట్టుపక్క గ్రామాల వాసులను ఉలిక్కిపడేలా చేసింది. వివరాల్లోకి స్థానికుల వివరాల ప్రకారం.. భద్రాచలం పట్టణంలోని మెడికల్ కాలనీకి చెందిన సావిత్రి తన కొడుకుని తాగి వస్తుండని ఇంట్లో చికాకు చేస్తుండని ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడం వలన ఆదివారం రాత్రి కొడుకు దుర్గాప్రసాద్ తాగి వచ్చింది చూసి ఇంట్లోనే గొంతు కోసి చంపి పరిసర ప్రాంతమైన తుమ్మల నగర్ అడవిలో కాల్చి వేసిందని తెలుస్తోంది. దీని వెనక ఏం జరిగిందో అని పోలీసులు దర్యాప్తు చేసే క్రమంలో ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది ఏదేమైనా తల్లి చంపటం ఏమిటని, స్థానిక ప్రజలు ముక్కు మీద వేలేసుకున్నారు. ఇంకేమైనా బలమైన కారణాలు ఉన్నాయా? తల్లి ఒక్కతే చంపిందా? ఆమెకు ఎవరైనా సహకరించారా? అనే దానిమీద స్పష్టమైన సమాచారం అందాల్సి ఉంది.

# సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీల సమ్మె



**ఆమనగల్లు, విశాల భారతి:**తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆమనగల్లు ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు సమ్మె చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, పెన్షన్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి టీచర్లకు పది లక్షలు, హెల్పర్లకు 5 లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్ చెల్లించాలని కోరారు. రిటైర్మెంట్ వయస్సును 60 సంవత్సరాలుగా నిర్ణయించాలని చెప్పారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ లలితకు అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకురాల్లు యాదమ్మ, సుగుణమ్మ, అనసూయ, పద్మ, సంగీత, అలివేలు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కురుమయ్య పాల్గొన్నారు.



# ఊట్కూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

**శాలిగౌరారం, విశాల భారతి :** శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ ఆదేశాల మేరకు సోమవారం ఊట్కూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుర్ర లింగయ్య ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని, మండల మాజీ అధ్యక్షుడు పాకాల సతీష్, ఎన్ ఎస్ యూ ఐ మండల ఉపాధ్యక్షులు కట్లకుంట్ల రమేష్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా బొడ్డు విజయ్, ఉపాధ్యక్షుడిగా బోమ్మగాని పెద్ద బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా గద్దగూటి మహేష్ కార్యదర్శిగా, బుర్రె శ్రీకాంత్, కోశాధికారి వరికుప్పల సతీష్‌తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొడ్డు విజయ్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని రానున్న ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ క్రియాశీలకంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు రంగు బిక్షం, సీనియర్ నాయకులు రంగు సైదులు, కుర్ర కరుణాకర్,మోదాల ఉపేందర్,మురారి మధు,దొంగలి పిచ్చయ్య, సురేష్, రావుల గణేష్, గ్రామ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు రుణమాఫీ చేసిన ఘనత సీఎం కేసీఆర్ దే

- **డీసీసీబీ డైరెక్టర్, సొసైటీ చైర్మన్ గుడిపాటి సైదులు**

**తుంగతుర్తి, విశాల భారతి :**రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసిన ఘనత సీఎం కేసీఆర్ దేనని డీసీసీబీ డైరెక్టర్ తుంగతుర్తి సొసైటీ చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సొసైటీలో రుణమాఫీ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొత్తం 517 మంది రైతులకు గాను రూ.1 కోటి 68 లక్షల పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగతా 252 మంది రైతులకు త్వరలోనే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులకు నూతన రుణాలు అందజేయనున్నట్లు ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ యాదగిరి యనగందుల రామచంద్రు,రవీందర్ రెడ్డి, పెండం యాదగిరి సీఈఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత ముసుగులో బీఆర్ఎస్ ఓట్ల రాజకీయం

**-ఆలయాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్న మంత్రి 'ఎర్రబెల్లి**



**పాలకుర్తి, విశాల భారతి:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ" ఓటమి భయంతోనే మంత్రి ఎర్రబెల్లి కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డి పై విమర్శలురాజకీయ లబ్దికోసమే అని అన్నారు ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడుతున్నది. బీఆర్ఎస్ పార్టీ వల్మిడి గ్రామంలో ఒక మనిషి చనిపోయి ఉండగా ఆగమేఘాల మీద ప్రతిష్ట చేయవలసిన అవసరం ఏమున్నది వల్మిడి గ్రామ ప్రజలు అరిష్టంగా భావిస్తున్నారు. స్వలాభ రాజకీయ లబ్ధి కోసమే అని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు వల్మిడి లో సీతమ్మ తల్లి లక్ష్మణుల విగ్రహాల మార్పిడి వందల సంవత్సరాల సాంప్రదాయానికి విరుద్ధం అన్నారు,ఇతర రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయలను ఆచారాలను వల్మిడి రాములోరికి రుద్దడం సరైంది కాదు. వేద పండితులు అర్చకులు రాజకీయం చేస్తున్నారు. ఝాన్సీరెడ్డి విమర్శిస్తే ప్రజలే గుణపాఠం చెబుతారు. ఆధ్యాత్మికత అభివృద్ధి ముసుగులో మంత్రి ఎర్రబెల్లి ఓట్ల రాజకీయాలు చేస్తున్నారని దేవుడి పేరుతో రాజకీయ లబ్ధి పొందేందుకు ఎత్తులు వేస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ పార్టీ పైన ఆ పార్టీ నాయకులపై విమర్శలు చేస్తున్నాడని విమర్శించారు, వల్మిడి శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో ధ్వజ స్తంభం విరిగిన ఘటన సీతమ్మ తల్లి లక్ష్మణుల విగ్రహాల స్థాన మార్పిడి విషయంలో ఆదివారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విలేఖరుల సమావేశం నిర్వహించగా వారి వ్యాఖ్యల పై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వారు మాట్లాడారు" ఆలయాల్లో రాజకీయం చేస్తున్నది మంత్రి దయాకర్ రావు తో పాటు ఆయన అనుచరులే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి కి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని ఆలయాల వద్ద రైతు వేదికల వద్ద కుట్టు మిషను శిక్షణ కేంద్రాలను మహిళా సంఘాలను బీఆర్ఎస్ పార్టీ రాజకీయ వేదికలుగా మార్చుకుంటూ రాజకీయ సమావేశాలను నిర్వహిస్తుందన్నారు. వల్మిడి ఆలయంలో ధ్వజస్తంభం విరగడంతో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఝాన్సీరెడ్డి అక్కడికి వెళ్లి సందర్శించి వివరాలు తెలుసుకోవడం తప్పా అని ప్రశ్నించారు. వేద పండితులు అర్చకుల తప్పిదాల వల్లే సీతమ్మ తల్లి లక్ష్మణుల విగ్రహాలు తారుమారయ్యాయి. విగ్రహాల ఏర్పాటు పై ఇప్పటికైనా బహిరంగ చర్చకు సిద్ధమే అని సవాల్ విసిరారు. ఇతర రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయలను ఆచారాలను వల్మిడి రాములోరికి రుద్దడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వల్మిడి ఆలయం పాలకుర్తి బమ్మెర ఆలయాల వద్ద రాజకీయ లబ్ధి కోసమే మంత్రి ఎర్రబెల్లి హంగులు ఆర్భాటాలు ప్రచారాలు చేసుకుంటున్నాడని విమర్శించారు. అందరితో సమానంగా ఉండాల్సిన వేద పండితులు అర్చకులు ఆలయాల వద్ద బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా రాజకీయాలు చేయడం తగదని అన్నారు. ఎర్రబెల్లి చెప్పులు వేసుకుని ఆలయాల్లోకి ప్రవేశిస్తే తప్పు లేదా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధం కాదా అని ప్రశ్నించారు. ఎన్నో ఏళ్లుగా ప్రజాసేవలో ఉంటున్న ఝాన్సీరెడ్డి ఒక మహిళగా పాలకుర్తి నియోజకవర్గం ప్రజానీకానికి సేవ చేసేందుకు వస్తే జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని ఝాన్సీ రెడ్డి ని విమర్శిస్తే ప్రజలు క్షమించరని వారు అన్నారు. మచ్చలేని ఝాన్సీ రెడ్డిని విమర్శిస్తే ప్రజల చేతిలో శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనుముల మల్లారెడ్డి ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్ సీనియర్ నాయకులు చారగొండ్ల సత్తయ్య పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్ సెల్ అధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నాయక్ బిసి సెల్ మండల అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదాసు హరీష్ పాలకుర్తి వార్డు మెంబర్ గాదెపాక ఎల్లయ్య పెనుగొండ రమేష్ మండల నాయకులు నీరటి చంద్రయ్య బైరు భార్గవ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పాలకుర్తి టికెట్ కోసం లేగ రామ్మోహన్ రెడ్డి ప్రయత్నం

- **అమెరికాలో బండిని కలిసిన 'లేగ'**
- **టికెట్ కోసం అన్నివిధాలుగా ప్రయత్నం**



**దేవరుప్పుల, విశాల భారతి:** పాలకుర్తి నియోజకవర్గం నుండి బిజెపి నాయకుడు లేగ రామ్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నారు.అయితే అక్కడి నుండి చాలాకాలంగా పార్టీకి విధేయులుగా పని చేస్తూ కార్యకర్తలను కాపాడుకుంటూ కష్టనష్టాల్లోనూ పార్టీ వెంటే ఉంటూ వివిధ కార్యక్రమాలు చేపడుతూ పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లిన వారు కూడా కొందరు టికెట్ ఆశిస్తూన్నా మాట వాస్తవమే,టికెట్ వారికే వస్తుందనుకున్నారో ఏమో? రామ్మోహన్ రెడ్డి విశ్వప్రయత్నాలు మొదలుపెట్టేశారట..ఇటీవల అమెరికా అట్లాంటాలో జరిగే అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ 15వ వార్షికోత్సవ కోసం అమెరికాలో పర్యటిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ ను లేగ రామ్మోహన్ రెడ్డి కలవటం వెనక అంతర్యం ఇదే అంటున్నాయి రాజకీయ వర్గాలు.లెగ రామ్మోహన్ రెడ్డి అమెరికాలో బండి సంజయ్ ని కలవడం వెనుక టికెట్ కోసం పెద్ద ఎత్తున లాబీయింగ్ చేస్తున్నట్లు పార్టీలో ముమ్మరంగా చర్చించుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం? భారతీయ జనతా పార్టీలో ఇలాంటి వాటికి తావులేదు కానీ లేగా రామ్మోహన్ రెడ్డి బండి సంజయ్ ని ఎందుకు కలిసినట్టు కలవాల్సి వచ్చినా అమెరికా పర్యటనలో ఉన్న సంజయ్ వద్దకు హుటాహుటిగా వెళ్లి కలవాల్సిన అవసరమేముంది అనేది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.అటు అధికార పార్టీలో బలమైన నేత మంత్రి దయాకర్ రావును ఇటు కాంగ్రెస్ నుండి అంగ ఆర్థిక బలం ఉన్న ఝాన్సీ రెడ్డి ఎన్ఆర్ఐ ను ఢీకొట్టే నేతను నిత్యం పార్టీతో ప్రజల్లో మమేకమైన వ్యక్తిని బరిలోకి దింపే పనిలో భారతీయ జనతా పార్టీ ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం?ఏది ఏమైనా భారతీయ జనతా పార్టీ క్షేత్రస్థాయిలో గుర్తించి పార్టీకి విధేయులుగా ఉన్న వారికే టికెట్ ఇస్తుందని పార్టీ కార్యకర్తల శ్రేణుల విశ్వసనీయ నమ్మకం.భాజాపా అధిష్టానం పాలకుర్తి టికెట్ ఎవరికీ ఇస్తుందో కొద్ది రోజులు వేచి చూడాల్సిందే.?



## కల్లు గీత కార్మికుల మహాధర్నాను సక్సెస్ చేయండి

**ఖమ్మం, విశాల భారతి :** కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 22వ తేదీన ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ సోమవారం ఖమ్మం మంచికంటి భవన్ లో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్, గాలి అంజయ్య గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ ఆవిష్కరణకు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణా బెల్లంకొండ వెంకటేశ్వర్లు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లు గీత వృత్తి పై ఆధారపడి జీవిస్తున్నారు. తాళ్ళ ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాది మంది చనిపోవటం కాళ్ళు చేతులు, నడుము విరగడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారని అన్నారు. వీరి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని సభ్యులందరికీ ద్విచక్ర వాహనాల గీతన్నలకు బైకులు ఇవ్వాలని 202324 బడ్జెట్ లో గీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా గౌడ ఆత్మీయ సమ్మేళనం లో మంత్రి కే టీ ఆర్ యిచ్చిన హామీలను అమలు చేయాలని తదితర 18డిమాండ్లను పరిష్కరించాలని 2023 సెప్టెంబర్ 22వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నా కు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఖమ్మం మంచికంటి భవన్ లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్,గాలి అంజయ్య, మత్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పగడాల నాగేశ్వర రావు, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు కొండం కరుణాకర్, కొంపల్లి శ్రీను, జలగం వెంకటరావు, మట్టా ఉప్పలయ్య, గాదె వెంకటనారాయణ, కారింగుల నాగేశ్వరరావు, కాసాని రమేష్, మారగాని నాగేశ్వరరావు, తిరుమలాయపాలెం మండల కే.జీ.కే.యస్ ప్రధాన కార్యదర్శి కొత్త వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అనుకిరణ్ రెడ్డి

**విశాల భారతి, ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా చామ అనుకిరణ్ రెడ్డి నియామకమయ్యారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మల్ రెడ్డి రంగారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మల్ రంగారెడ్డి గారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నిత్యం కృషి చేయాలని, వచ్చే ఎన్నికల్లో గెలుపు దిశగా మన అడుగులు ఉండాలని కార్యకర్తలను సూచించారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి ఆలయ శంకుస్థాపన



**గరిడేపల్లి , విశాల భారతి :** గుగులోతు హాచ్చు నాయక్ జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు ఇచ్చిన తొమ్మిది గుంటల స్థలంలో అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గారకుంట తండ గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయం నిర్మించడానికి కీర్తిశేషులు హాచ్చు నాయక్ జ్ఞాపకార్థంగా ఇచ్చిన 9 గుంటల స్థలంలో గ్రామస్తుల సహకారంతో అభయాంజనేయ దేవాలయ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ గుగులోతు బాబు నాయక్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.నూతన దేవాలయాన్ని కొద్ది రోజుల్లోనే నిర్మాణం పూర్తి చేయుటకు దాతలు ముందుకు వచ్చి దేవాలయ నిర్మాణానికి తోడ్పాటు కావాలని నిర్మాణ కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో నిర్మాణ కమిటీ సభ్యులు బానోతు సైదా నాయక్,కేతావత్ రవి నాయక్, గుగులోతు రామకోటి నాయక్, ఒంటెద్దు పాపిరెడ్డి ,సురభి సైదులు, సందీప్ నాయక్,బాలు నాయక్, రమేష్ నాయక్,హేమల నాయక్, సైధా నాయక్, సుధాకర్ నాయక్, గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**దేవరుప్పుల విశాల భారతి:** మండలం, సింగరాజుపల్లి ఎంపీటీసీ పరిధిలోని ధారావత్ తండా,గోప్యనాయక్ తండాల నుండి పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు ఇప్ప పృథ్వి రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. లంబాడా,గిరిజన బిడ్డలను బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ,కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎస్టీ,ఎస్సీ డిక్లరేషన్ నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మనిఫెస్టోలో ప్రకటించినట్టుగా ఎస్టీ డిక్లరేషన్ అమలు చేస్తామని,వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని,పాలకుర్తిలో ఎగరేది కాంగ్రెస్ జెండానేనని అన్నారు. బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన వారు దారావత్ భీమా నాయక్,ప్రస్తుత గ్రామ బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు దారావత్ అమర్ సింగ్ నాయక్,మాజీ ఉప సర్పంచ్ బానోత్ రవీందర్ నాయక్,మాజీ వార్డు సభ్యుడు నర్సయ్య,బిఆర్ఎస్ మహిళా సంఘం అధ్యక్షురాలు బానోత్ మంజుల,ఉపాధ్యక్షురాలు బానోత్ శారద,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బానోత్ రవీందర్,బానోత్ సోములు,దారావత్ ఠాకూరు,బానోత్ జితేందర్,బానోత్ నర్సింహా,బానోత్ నవీన్,బానోత్ కిరణ్,బానోత్ బుజ్జి,వీరమ్మ, దారావత్ శాంతి,యువజన నాయకులు కిరణ్, తదితరులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు నల్ల యాదగిరి,రామరాజుపల్లి గ్రామ అధ్యక్షుడు కృష్ణ,తుకారాం,చింతల రవీందర్ రెడ్డి,తాళ్లపల్లి వేణు, దారావత్ తండా అధ్యక్షుడు రవీందర్,దేవా నాయక్,బిక్యా,బీకోజీ,దారావత్ సైదులు, తుక్యా, ఉపాధ్యక్షుడు నరేష్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర స్వామికి లక్షబిల్వార్చన



**పాలకుర్తి, విశాల భారతి :** పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన కోరిన కోర్కెలు తీర్చే సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శ్రావణ మాస ఉత్సవంలో భాగంగా సోమవారం స్వామివారికి విఘ్నేశ్వర పూజ పుణ్యాహవాచనం పంచగవ్యము అఖండ దీపారాధన అగ్ని ప్రతిష్టాపన రుద్రావణము బిల్వర్చన కుంకుమార్చన లు నిర్వహించారు. శ్రావణ మాసం చివరి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారి దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న ఆలయ అర్చకులు ధర్మకర్తలు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గొల్లపల్లి గ్రామ కమిటీ ఎన్నిక



**దేవరుప్పుల విశాల భారతి:** డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాలమేరకు, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ అధ్వర్యంలో దేవరుప్పుల మండలం, గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా తీగల వెంకన్నను ఎన్నుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్న యాదగిరి,బట్ట యాదగిరి, కడారి అంజయ్య,తీగల అంజయ్య, వంగాల మల్లయ్య, బట్ట అబ్బయ్య, కృష్ణ, కొండయ్య, వెంకన్న, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కమలమ్మ మృతి బాధాకరం

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**మునగాల, విశాల భారతి:** మునగాల మండలం వెంకట్రాంపురం గ్రామ సర్పంచ్ దొంగరి రమా శ్రీనివాస్ తల్లి కమలమ్మ మృతి బాధాకరమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన దారా ప్రసాద్ రావు పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుంకర అజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బూసి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ కీత వెంకటేశ్వర్లు, గోవర్ధన్, నరసింహారావు, నాగయ్య, లక్ష్మీనారాయణ, వీరభద్ర రావు, తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకాలు ఓట్ల కోసమేనా?

- **ఎమ్మెల్యే, మంత్రులు నియోజకవర్గాల్లో మఖాం**
- **భూమి పూజ, శంకుస్థాపన అంటూ హడావుడి**
- **రాబోయే ఎన్నికల కోసమే కొత్త శిలాఫలకాలు**



**మణుగూరు, విశాల భారతి :** ఎన్నికల ముంగిట మంత్రులు ఎమ్మెల్యేలు పల్లెబాట పడుతున్నారు. గుడ్ మార్నింగ్ పల్లెనిద్ర, పల్లె ప్రగతి అంటూ రకరకాల పేర్లతో ప్రజల మధ్య తిరుగుతున్నారు. ఈ క్రమంలో ఎక్కడికి వెళ్లినా అక్కడ కనీసం రెండు మూడు పనులకు శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్నారు, రెండు మూడేళ్ల కింద స్టార్ట్ చేసిన పనులకే ఫండ్స్ లేక ఆగిపోయి ఉంటే కొత్తగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం విస్తు గొలుపుతోంది.

ఇదంతా వచ్చే ఎన్నికల్లో ఓట్లు రాబట్టుకునేందుకు చేస్తున్న జిమ్మిక్కులు మాత్రమేనని జనాల్లో చర్చ జరుగుతోంది. కొద్ది రోజుల కింద ప్రగతిభవన్లో మంత్రులు ఎమ్మెల్యేలతో సమావేశమైన సీఎం కేసీఆర్ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో నియోజకవర్గాలకు మఖాం మార్చాలని ఎలక్షన్స్ ముగిసే దాకా ప్రజల మధ్య ఉండాలని ఆదేశించారు, దీంతో ఎమ్మెల్యేలు, మంత్రులు నియోజకవర్గాల బాట పట్టారు. పల్లెనిద్ర, గుడ్ మార్నింగ్ లాంటి పేర్లతో గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ఇటీవల వరకు కళ్యాణ లక్ష్మి, సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు, అవి కూడా అయిపోవడంతో ఇప్పుడు అభివృద్ధి పనులకు భూమి పూజ శంకుస్థాపన అంటూ హడావుడి చేస్తున్నారు. సిసి రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్, జిపి బిల్డింగులు, మున్సిపాలిటీ కార్యాలయం, నూతన బస్టాండ్లు ఇలా లోకల్ లీడర్లు ఏది అడిగితే అది శాంక్షన్ చేస్తూ శిలాఫలకాలు వేస్తున్నారు. ప్రతిరోజు ఎదో ఒక గ్రామంలో పర్యటిస్తూ పంచాయతీరాజ్ సిసి రోడ్లకు, శంకుస్థాపన సిసి రోడ్ల ప్రారంభాలు చేస్తున్నారు.

పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రతిరోజు గ్రామాల పర్యటనలు భూమి పూజలు, శంకుస్థాపనలు, ఉండేలా చూసుకుంటున్నారు. సీఎం కేసీఆర్ సాంక్షన్ చేస్తున్న స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ నియోజకవర్గం అభివృద్ధి నిధులతో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు అంగన్వాడీ సెంటర్లు పల్లెదావ కణాలు ఫండ్స్ లేక మొక్కుతూ ములుగుతూ సాగుతున్నాయి, ఇలా జిల్లాల్లో చేపట్టిన చాలా పనులు పెండింగ్ పడ్డాయి కొన్ని చోట్ల పునాదులు కూడా తీయలేదు కానీ మళ్ళీ రెండు స్కీముల కింద మంత్రులు ఎమ్మెల్యేలు డెవలప్మెంట్ పనులకు శంకుస్థాపనలు భూమి పూజ చేసి ఉండడం విస్తు గొలుపుతోంది. తాజాగా పినపాక నియోజకవర్గాల్లో మంత్రులు ఎమ్మెల్యేలు, మణుగూరు కొత్త మున్సిపాలిటీ కార్యాలయానికి, అంబేద్కర్ భవనాలకి, నూతన బస్టాండ్ కి శంకుస్థాపనలు భూమి పూజలు చేస్తూ బిల్డప్ ఇస్తున్న తీరుపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రాబోయే ఎన్నికల కోసమే కొత్త శిలాఫలకాలు వేస్తున్నారని అంతకుముందు పాత శిలాఫలకాల సంగతి చూడాలని ప్రజలు అడుగుతున్నారు.

**ఈ రోడ్డు సంగతి ఏంటి సారు**

గత రెండు నెలల క్రితం మణుగూరు అంబేద్కర్ సెంటర్ నుంచి కమలాపురం రాయిగూడెం,పాములపల్లి, మీదుగా నెల్లిపాక బంజర వరకు రోడ్డుకి పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు శంకుస్థాప చేశారు, ఉన్న ఆ కాస్త రోడ్డు ని తవ్వి కంకర వేసి వదిలేశారు, ఈ రోడ్డు పరిస్థితి ఏంటని ఈ గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మణుగూరు కొత్త మున్సిపాలిటీ కార్యాలయం, నూతన బస్టాండ్ కి శంకుస్థాపనలు చేయడం ఆ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు? ఆ భవనాలు ఎప్పటికీ ప్రారంభోత్సవానికి నోచుకుంటాయోనని పలు విమర్శలు వస్తున్నాయి. తాజాగా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కమలాపురం గ్రామంలో పల్లె ప్రగతి పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు గురువారం నాడు సమావేశం ఏర్పాటు చేసి మీ ఊరికి అది చేస్తాం, ఇది చేస్తాం అని చెప్పారు, ఆ మాటలు విన్న కమలాపురం గ్రామ ప్రజలు తిరిగి ప్రశ్నల వర్షం కురిపించారు, కనీసం మా ఊర్లో రెండు లక్షల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు ఏం చేశారో చెప్పాలి, మా ఊరికి సరైన రోడ్డు లేదు, డ్రైనేజీ లేదు వీధి లైట్లు వెలగడం లేదు, మా సమస్యలను ఎమ్మెల్యే రేగా కాంతారావుకి ఎన్నిసార్లు చెప్పినా వినతి పత్రాలు అందజేసినా ఫలితం లేకుండా పోయింది, శిలాఫలకాలు కాదు మాకు అభివృద్ధి కావాలి అంటూ ప్రశ్నలు వేశారు, ఆ గ్రామ ప్రజలకు ఏం చెప్పాలో తెలియక బి ఆర్ ఎస్ నాయకులు వెనుతిరిగారు.

జిల్లాలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఆవిష్కరిస్తున్న శిలాఫలకాలు ప్రారంభోత్సవాలు పేరుకే నిలిచిపోతున్నాయంటూ ఏ ఒక్క కాంట్రాక్టర్ పనులు చేయడానికి ముందుకు రావడంలేదని సర్వత్ర విమర్శలు రేకెత్తిస్తున్నాయి. మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో మళ్లీ అధికారాన్ని చేజిక్కించుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలను షురూ చేస్తున్నారు, ఎన్నికలు వచ్చేలోపు అభివృద్ధి చూపెట్టాలని హడావుడి చేస్తున్నారు, తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు కావస్తున్నా పది సంవత్సరాలలో చేయని అభివృద్ధి ఈ రెండు నెలల్లో ఏం చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

గడిచిన నాలుగేళ్లలో చేయాల్సిన అభివృద్ధి అంతా ఈ రెండు నెలల్లో పూర్తవుతుందా లేక శిలాఫలకాలుగా నిలిచిపోతాయి అంటూ మేధావులు అభిప్రాయపడుతున్నారు. సగం లో నిలిచిపోయిన సంవత్సరాలుగా ప్రారంభానికి నోచుకోని పనులను పూర్తి చేసి సమస్యలను పరిష్కరించాలంటూ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు జిల్లా నలుమూలల నుండి వేలకొద్దీ వినతులు వస్తున్నాయి, ఈ నాలుగేళ్లలో కంటికి కనపడకుండా పోయిన నాయకులకు రాబోయే ఎన్నికల్లో ఎలాంటి పరీక్షలు ఎదురవుతాయో వేచి చూడాల్సిందే.



# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**తిరుమలాయపాలెం, విశాల భారతి:** ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అధిక ధరలను తగ్గించాలని తహసీల్దార్ఆఫీస్ ముందు సీపీఎం ధర్నా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అధిక ధరలను తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్ధాలను అమలు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ ఆఫీస్ఎదుట భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, పాల్గొని వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను పీకేస్తున్నారని పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు 12సార్లు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని ప్రభుత్వ ఆస్తులన్నీ ప్రైవేటు పరం చేస్తున్నారని అలాగే రాష్ట్ర ప్రభుత్వం దళితులందరికీ దళిత బంధిస్తానని బీసీ బందు మైనార్టీ బందు అందరికీ ఇస్తామని చెప్పేసి వందలో ఇద్దరి మాత్రమే ఇచ్చి మెజార్టీ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని అట్లాగే గృహలక్ష్మి పథకం కింద అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇవ్వకుండా కొంత మందిని ఎమ్మెల్యే జోక్యంతో ఇచ్చి ప్రజలకు అన్యాయం చేస్తున్నారని అట్లాగే పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వాళ్లందరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని భక్త రామదాసు ప్రాజెక్టు కింద లింకు కాలువలు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం పెద్ద ఎత్తున నినాదాలు చేశారు సమస్యలతో కూడిన మెమోరాండాన్ని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి వెంకన్న, దాసరి మహేందర్, నాగాటి సురేష్, వడ్ల ఉమేష్, బింగి రమేష్, మధు, కొమ్ము నాగేశ్వరరావు, నాగరాజు, ఎస్ రాము, ముత్తయ్య, జానీ, తదితరులు పాల్గొన్నారు.



# మండల స్థాయి ఆటల పోటీల్లో 'సెయింట్ ఆన్స్' స్టూడెంట్ల సత్తా

**మఠంపల్లి, విశాల భారతి :** స్థానిక మఠంపల్లి మండల కేంద్రంలో గల సెయింట్ ఆన్స్ హైస్కూల్లో విద్యార్థులు మఠంపల్లి మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడల్లో ప్రతిభ చాటి నియోజకవర్గస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ సుజాత అభినందించారు. వారు మాట్లాడుతూ మండల స్థాయి క్రీడలలో అథ్లెటిక్స్ మరియు వాలీబాల్ నందు చాంపియన్స్ గా నిలవడం ఎంతో సంతోషదాయకమని, ఎంపికైన క్రీడాకారులు ఈనెల 12,13,14 న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హుజూర్నగర్ లో జరిగే నియోజకవర్గ సాయి క్రీడలలో కూడా ప్రతిభ చాటి మండలానికి స్కూల్ కి మంచి పేరు తీసుకొని రావాలని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయుడు కర్నాటి తరుణ్ రెడ్డి ఎంపికైన క్రీడాకారులకు కు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స యాజమాన్యం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.



# వైకుంఠ దామం పనులు త్వరలో పూర్తి

- **మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**చిట్యాల, విశాల భారతి:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న వైకుంఠధామం నిర్మాణ పనులను వారం రోజులలో పూర్తి చేయిస్తానని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం వైకుంటదామం దగ్గర జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యత లోపం లేకుండా చూడాలని త్వరగా పనులని పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు. చైర్మన్ వెంట మున్సిపల్ కమిషనర్ రామ దుర్గా రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, మున్సిపల్ ఎఈ గౌతమ్,కౌన్సిలర్ల కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, నాయకులు పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్,పోలేపెల్లి సత్యనారాయణ,చిత్రగంటి ప్రవీణ్, జోగు శ్రీకాంత్, కాంట్రాక్టర్ శ్రవణ్ కుమార్ ఉన్నారు.



# భువనగిరి మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా కృష్ణారెడ్డి

- **నియామక పత్రం అందజేసిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**భువనగిరి టౌన్, విశాల భారతి :** భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మండలంలోని వడపర్తి గ్రామానికి చెందిన సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డిని నియమిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందం సంజీవరెడ్డి జారీ చేసిన ఉత్తర్వులను పీసీసీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి గ్రామస్థాయి బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం చేసి రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం పనిచేయాలని కోమటిరెడ్డి ఆదేశించారు. ఆదేశించడం జరిగింది. నూతనంగా నియమించబడ్డ ఎలిమినేటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించిన డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి గారికి, సహకరించిన పిసిసి అధ్యక్షులు ఏ రేవంత్ రెడ్డి ఎంపి గారికి,వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి, ప్రియతమ నాయకులు భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి, భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ గారికి, పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గార్లకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. నా యొక్క పదవిని బాధ్యతగా స్వీకరించి నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేస్తాననిరాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తానని భువనగిరి మండలంలో పార్టీ బలోపేతమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని అన్నారు.





# రామగుండం పోలీస్ కమీషనరేట్ లో మొదటి పీస్ కమిటీ

- **మత సామరస్యంతో శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి**
- **రెమా రాజేశ్వరి ఐపిఎస్**

**మంచిర్యాల, విశాల భారతి:** మత సామరస్యం, సహోదర భావంతో పండుగలు జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి అన్నారు. కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్ ఉన్ నబిల పండుగల దృష్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నూతన రామగుండం పోలీస్ కమీషనరేట్ భవనం ప్రారంభోత్సవం తరువాత మొదటి సారిగా పండుగను ప్రశాంత వాతావరణంలో అందరు శాంతియుతంగా జరుపుకోవాలి అనే మంచి ఉదేశ్యంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఇప్పటి నుండి ప్రతి సంవత్సరం ప్రతి పండుగ శాంతియుత వాతావరణంలో జరిగేలగా పిస్ కమిటీ సమావేశాలు పండుగల సమయంలో కాకుండా తరుచు నిర్వహించె సంస్కృతి కొనసాగుతుంది. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు అన్ని వివరాలతో 15 వ తేది లోపు సంబందిత పోలీస్ స్టేషన్ లో అప్లికేషను నింపి ఇవ్వాలి అని అన్నారు. గణేష్ మండపాల వద్ద బాధ్యత కలిగిన నిర్వహణ కమిటీ సభ్యులు, సీసీ కెమెరా ఏర్పాటు, షాట్ సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం మండపాల వద్ద రాత్రి 10గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గేక్వాడ్ ఐపీఎస్, మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్ ఐపిఎస్, ఏ ఆర్ అడిషనల్ డీసీపీ రియాజ్ ఉల్ హక్, రెండు జిల్లాలకు సంబంధించిన ఏసీపీలు, సిఐలు, ఎస్సైలు, హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలు పాల్గొన్నారు.



# సింహద్వారా ప్రతిష్టాపన మహోత్సవం

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ పట్టణంలోని స్థానిక అతి పురాతన రామ మందిర ఆలయ ప్రాంగణంలో సింహద్వార ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఆలయ అర్చకుల సమక్షంలో వైభవపేతముగా జరిగింది. ఈ కార్యక్రమానికి రామ మందిరం చైర్మన్ ముత్యపు హనుమాన్లు, కౌన్సిలర్ వివేకానందం కమిటీ సభ్యులు చామకూర విశ్వనాథం, పట్టణ ప్రముఖులు మహిళా మాతృమూర్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్యకర్త అంతక్రియల్లో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలంలో కాంగ్రెస్ కార్యకర్త ప్రవీణ్ ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకొని డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి.. అత్యక్రియలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కల్తీ కల్లు పట్టివేత

**బాల్కొండ, విశాల భారతి:** భీమ్‌గల్ ఎక్సైజ్ సిఐ వేణు మోహన్ ఆధ్వర్యంలో సోమవారం తనిఖీలు నిర్వహించగా.. సుమారు రూ.50వేలు విలువ చేసే సీహెచ్(క్లోరల్ హైడ్రేట్)ను లభించిందన్నారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం.. భీమ్‌గల్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కల్లు బట్టీలల్లో తనిఖీలు చేస్తుండగా.. భీమ్‌గల్ పట్టణంలోని బల్గం దేవేందర్ బట్టీలో సీహెచ్ తో తయారైన కల్తీకల్లు సుమారు 150 లీటర్లు దొరికిందన్నారు. దొరికిన కల్తీ కల్లును అక్కడే ధ్వంసం చేశామని చెప్పారు. దాంతో దేవేందర్ ని విచారించగా అతని ఇంట్లో సుమారు 5.50 కిలోల సీహెచ్ (క్లోరల్ హైడ్రేట్) దొరకడంతో దాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# ఉద్యమకారులకు సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్ కల్పించాలి

- **వారిని గుర్తించిన రాజకీయ పక్షాలకే ఓయూ జేఏసీ మద్దతు**

**నడిగూడెం, విశాల భారతి :** అక్టోబర్ 1న కోదాడ బాలురు ఉన్నత పాఠశాలలో జరిగే గద్దర్ అన్న యాదిలో సంస్మరణ సభకు యువత కదం తొక్కాలని ఓయూ జేఏసీ నాయకులు కందుల మధు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం తొలి దశ నుండి మలిదశ వరకు జీవితాలను త్యాగం చేసిన ఉద్యమకారుల కుటుంబాలకు సంక్షేమ పథకాల్లో 50 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించిన రాజకీయ పక్షాలకే భవిష్యత్తులో తమ మద్దతు ఉంటుందని వెల్లడించారు. ప్రజా సంఘాలు ఉద్యమకారులను గుర్తించే రాజకీయ పక్షాలు అక్టోబర్ 1న కోదాడ లో జరగబోయే గద్దర్ అన్నయ్య యాదిలో సభ లో భాగస్వాములు కావాలన్నారు. అమరుడైన నడిగూడెం విదార్ధి నాయకుడు కనకరాజు తెలంగాణ ఉద్యమంలో తమతో కలసి పోరాటం చేసాడని అయన పోరాటానికి చిహ్నంగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలియజేసారు. మీడియా సమావేశంలో ఓయూ అధ్యక్షుడు ఎన్ఎం. శ్రీకాంత్ యాదవ్, మండల కోఆర్డినేటర్లు మీర్జా మోసిన్ బేగ్, మురళి, వినోద్, రవినాయక్, వీరబాబు, నవీన్, గోపి, సాయిగోపి, క్రాంతి కుమార్, సాయి పలువురు ఉద్యమ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# సీతారామాలయ నిర్మాణానికి రామరాజు యాదవ్ భారీ విరాళం

**నల్గొండ, విశాల భారతి :** కనగల్ మండలం బుడమర్లపల్లి గ్రామంలో పరిధిలోని కొత్తగా సీత రామాంజనేయు స్వామి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి బీఆర్ఎస్‌రాష్ట్ర నాయకులు ఆర్ కే ఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ హాజరై తమ 'ఆర్కేఎస్‌ఫౌండేషన్' ద్వారా రూ. 1, 00, 116 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారింగు పార్వతమ్మ జానయ్య ఎంపీటీసీ యెరెడ్ల సరస్వతి సుధాకర్ రెడ్డి ఉప సర్పంచ్ మామిడాలా శివ పి ఎ సి యస్ చైర్మన్ కారింగు లక్ష్మయ్య ఆలయ చైర్మన్ చెదురుపెల్లి సైదులు బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కందుల రమేష్ వార్డ్ సభ్యులు కందుల ప్రవీణ్ అనుముల సుధాకర్ బొడ్డుపల్లి శ్రీను కారింగు నర్సింహా మామిడాల నర్సింహా పంతంగి సైదులు కారింగు వినోద్ బోయపల్లి నాగరాజు నకిరేకంటి రాము పంతంగి నగేష్ పంతంగి కార్తీక్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- **కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బర్రె జహంగీర్**

**భువనగిరి టౌన్ , విశాల భారతి :** భువనగిరి: సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద గత 11 రోజులుగా విద్యా శాఖ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సమ్మె చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జాహంగీర్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ విధానమే ఉండదని చెప్పిన కేసీఆర్ మాట నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారన్నారు. 180 రోజుల ప్రసూతి సెలవులు, మరణించిన ఉద్యోగులకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఈసందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎం పాండు, డి భాస్కర్, నాగార్జున, తిరుపతి, శ్రావణ్, చైతన్య, సునీత, యాదగిరి, శివరంజని, బసవలింగం, మోహన చారి, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌విజయభేరి సభను సక్సెస్ చేయాలి

**డీసీసీ ప్రెసిడెంట్ అండెం సంజీవరెడ్డి**
**రెమా రాజేశ్వరి ఐపిఎస్**

**భువనగిరి టౌన్, విశాల భారతి:** భువనగిరి ఎంపీ, టీపీసీసీ స్టార్‌క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపుమేరకు సెప్టెంబర్ 17న హైదరాబాదులో జరిగే 'కాంగ్రెస్ విజయభేరి సభ' సక్సెస్ చేయాలని డీసీసీ ప్రెసిడెంట్ అండెం సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్లో డీసీసీ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు వివిధ మండలాల ,పట్టణాల ,బ్లాక్ ల అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా నుంచి గ్రామస్థాయి బూత్ స్థాయి వార్డు స్థాయి పట్టణ స్థాయిలో నుండి మొత్తం 50,000 మందికి పైగా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలను తరలించాలని నిర్ణయించారు. పార్టీ కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పనిచేసి విజయవేరి సభ విజయవంతం చేసి తెలంగాణ రాష్ట్రంలోకాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చి రానున్న ఎన్నికల్లో విజయం సాధించే దిశగా పనిచేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, పంజాల రామాంజనేయులు గౌడ్,వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మ అనంత రెడ్డి గారు, పీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, కసుబ్బ శ్రీనివాసరావు, సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, వివిధ మండలాల అధ్యక్షులు ఎల్లంల సంజీవరెడ్డి, పాక మల్లేష్ యాదవ్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు చల్లగురుగుల్ల రఘుబాబు కానుగు బాలరాజ్ గౌడ్, పాశం సత్తిరెడ్డి, నమిల మహేందర్ గౌడ్, కూర వెంకటేష్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు గోదా రాహుల్ గౌడ్, జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్,ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు మంగ ప్రవీణ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు ఎలిమినేటి సురేష్ , గిరీష్ , అసెంబ్లీ అధ్యక్షులు ఎండి అవేష్ చిస్తీ, సీనియర్ నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, గోద శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ మందడి రామకృష్ణారెడ్డి, నాయకులు పులిగిల్ల బాలయ్య, బండారు ఆగమయ్య గౌడ్ ,నుంచు నాగయ్య, చుక్క స్వామి,, ఏదు మేకల మహేష్‌గ్యాస్ చిన్న ,చిలుక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆమనగల్లులో 17.50 కోట్లతో 50 పడకల ఆసుపత్రి

- ఆమనగల్లుకు పూర్వ వైభవం
- అతిత్వరలో మంత్రి హరీష్ రావు ద్వారా శంకుస్థాపన

**ఆమనగల్లు, విశాల భారతి:**ఆమనగల్లుకు పూర్వ వైభవం రాబోతుందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. సోమవారం ఆమనగల్లు పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. రూ.17.50 కోట్లతో 50 పడకల ఆసుపత్రిని అన్ని హంగులతో నిర్మిస్తున్నట్లు, అతిత్వరలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సమక్షంలో భూమి పూజ నిర్వహిస్తామని అన్నారు. ట్రిపుల్ ఆర్ రోడ్డు ద్వారా ఆమనగల్లుకు మహర్ధశ కలుగుతుందని.. అన్ని రకాల ప్రభుత్వ భవనాలు నిర్మిస్తామని తెలిపారు. ఇప్పటికే ఇంటిగ్రాటెడ్ మార్కెట్, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాల నిర్మాణం జరుగుతున్నాయని.. త్వరలో డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలకు భవనాలు నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అనురాధ పత్య నాయక్, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, కడ్తాల్ బిఆర్ఎస్ అధ్యక్షులు పరమేష్, ఆమనగల్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ రమేష్, బిఆర్ఎస్ నాయకులు సాయిలు, శివకుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ప్రేమ్ సాగర్ రావుని సన్మానించిన బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు

**బెల్లంపల్లి, విశాల భారతి:**స్ట్రాటజీ కమిటీ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా ప్రేమ్ సాగర్ రావుని బెల్లంపల్లి నియోజకవర్గ నాయకులు నాతరీ స్వామి, ఓ బి సి రాష్ట్ర వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలతో సత్కరించి శాలులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తొంగల మల్లేష్, జిల్లాకార్యదర్శి గెల్లీ జయరాం యాదవ్, బెల్లంపల్లి మండల అధ్యక్షుడు బాకం మల్లేష్, నేన్నల మండల అధ్యక్షులు దాగం రమేష్, ఓబిసి కో చైర్మన్ బండి లక్ష్మణ్, డిసిసి మెంబర్ గట్టు భానేష్, బెల్లంపల్లి పట్టణ మైనార్టీ అధ్యక్షులు మమ్మద్ గౌస్, ఓబీసీ సెల్ నేన్నల మండల అధ్యక్షులు భాసికం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ భామండ్లపెల్లి స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## ఆరాధ్య ఫౌండేషన్ కొత్త గ్రామ కమిటీ ఎన్నిక

**తుంగతుర్తి, విశాలభారతి:** మండలంలోని దేవుని గుట్ట తండా గ్రామపంచాయతీలో ఆరాధ్య ఫౌండేషన్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గుగులోతు రమేశ్, ఉపాధ్యక్షుడిగా సుధాకర్ నియమితులయ్యారు. ఫౌండేషన్ మండల పార్టీ అధ్యక్షుడు అంబటి రాములు, ప్రసన్నకుమార్, అభిలాష్, నియోజకవర్గ గిరిజన మోక్ష ఇన్‌చార్జి గుగులోతు జయపాల్ నాయక్ కండవాతో సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఇలాంటి స్వచ్ఛంద సంస్థ సేవలు ఎన్నో కార్యక్రమాలు చేయాలని తమ సంస్థ ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యుడు, గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.




## ఒక్క రోజు దీక్షకు బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు కోడి రమేష్ సంఘీభావం

**బెల్లంపల్లి, విశాల భారతి**:బెల్లంపల్లి నియోజకవర్గం తాండూరు మండల అధ్యక్షులు రామగోని మహిధర్, రేచిన శక్తి కేంద్ర ఇన్చార్జి తాళ్ల పెల్లి భాస్కర్ ఆధ్వర్యంలో.. రేచిని గ్రామానికి ఇచ్చిన హామీలు మరిచిండని.. స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి చేయలేదని భారతీయ జనతా పార్టీ నాయకులు దీక్ష చేపట్టారు. వారికి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కోడి రమేష్ సంఘీభావం తెలపారు. కోడి రమేష్ మాట్లాడుతూ.. నియోజకవర్గం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నియోజకవర్గన్ని అభివృద్ధి చేసిన పాపాన పోలేదు. రేచిని గ్రామంలో దుగ్గల్ చెరువు ఆయకట్టు కింద సుమారుగా 110 ఎకరాల సాగు భూమి ఉండగా ఆయకట్టు తెగి 110 ఎకరాల భూమి బీడుగా మారింది. ఆ చెరువు కట్టకు ఇంతవరకు మరమ్మతులు చేసిన పాపాన పోలేదు. రేచిని గ్రామపంచాయతీని ఏకగ్రీవం చేస్తే 15 లక్షల రూపాయలు ఇస్తానని అప్పుడు చెప్పినటువంటి ఈ ఎమ్మెల్యే చిన్నయ్య.. రేచిని గ్రామానికి 15 రూపాయలు కూడా ఇచ్చిన పాపాన పోలేదు అని అన్నారు . చెప్పుకోవడానికి సొంత గ్రామమైన వెంకటాపూర్ గ్రామాన్ని అభివృద్ధి చెయ్యలేదు. నియోజకవర్గన్ని అభివృద్ధి చేసిన అంటే ఎట్లా నమ్మమంటావు అని అన్నారు . ఈ దీక్షలో రమేష్ తో పాటు అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్, ఎస్సి మోర్చ పట్టణ అధ్యక్షులు పీక లక్ష్మణ్, పట్టణ ప్రధనకార్యదర్శి కనకం విజయ్, ఉపాధ్యక్షులు మేకల రాజశేఖర్ సంఘీభావం తెలపారు.

# తెలంగాణ సాయుధ పోరాటం అజరామరం

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

**చిట్యాల, విశాలభారతి:** 'భూమి భుక్తి విముక్తి.. దున్నేవాడిదే భూమి' అనే నినాదంతో సాగిన మహత్తర పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని సీపీఐ జిల్లా పార్టీ కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం తెలంగాణ సాయుధ రైతంగ పోరాటాల వార్షికోత్సవ సందర్భంగా గుండ్రాంపల్లి గ్రామంలోని అమరవీరుల స్మారక స్తూపం దగ్గర నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సాయుధ రైతంగ పోరాటం భూస్వాములు జాగిర్దారులు దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా నాలుగువేల మంది అమరవీరుల రక్త తరపున తడిసిన నేల తెలంగాణ అని గుర్తు చేశారు. ఈ పోరాటాన్ని బీజేపీ చరిత్రను వక్రీకరణ చేయడంలో భాగంగా హిందూ, ముస్లింల పోరాటంగా చిత్రీకరణ చేయడము సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో పాల్గొన్న అమరవీరులకు పెన్షన్లు రాకుండా అడ్డుకున్న బీజేపీ ఇవాళ తెలంగాణ అమరవీరుల స్మరించడము అంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లే అని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాటా చరిత్ర కల్గిన గుండ్రాంపల్లి చరిత్ర ను పాఠ్యాంశాలు చేర్చాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వాలా మాట తప్పి సమైక్య నినాదం పేరుతో ర్యాలీ నిర్వహించడం అవమానకరమన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చెరగని చరిత్రని ప్రపంచ చరిత్రలో లిఖించబడ్డ మహా ఉత్తరమైన పోరాటమని అమరుల త్యాగాలు వృధా కావని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ శ్రావణ్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోల్గురి నరసింహ, గురుజ రామచంద్రం నల్లప్ప రాజు రామలింగయ్య, జిల్లా సమితి సభ్యులు బోడిగె సైదులు, నల్పరాజు సతీష్



సూర్గి చలపతి, ఎండీ అక్బర్ పెండ్యాల శంకర్ జిల్లా సత్యం ఎండీ జహంగీర్, జిల్లా యాదయ్య, బి లాలు మాజీ జడ్పీటీసీ గోసుకొండ లింగయ్య, పల్లె యాదయ్య, బరిగెల వెంకటేష్, జిల్లా లక్ష్మణ్ శంకర్ రెడ్డి, కేతారాజు అంజయ్య, బోడిగే బక్క శెట్టి, సర్గాల అశోక్, ఎరుప్పుల రాములు,రెడపాక శేఖర్, సిహెచ్ ఉషయ్య షరీఫ్ వెంపటి శీను తదితరులు పాల్గొన్నారు.

## ట్రైకార్ లబ్ధిదారులకు న్యాయం చేయాలి

**తిరుమలాయపాలెం, విశాల భారతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన ట్రైకార్ నిధులను వెంటనే శాంక్షన్‌చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ కు గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ గూగులోత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ గత మూడేండ్ల నుంచి గిరిజన ట్రైకార్ నిధులను విడుదల చేయకుండా పెండింగ్లో ఉందనీ, బ్యాంకర్లు లబ్ధీదారులను బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటూన్నారనీ, ఎంపీడీవో కార్యాలయం చుట్టూ లబ్ధీదారులు మూడు సంవత్సరాలు నుంచి తిరిగిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని



ఇకనైనా స్పందించి గిరిజనుల ట్రైకార్ నిధులను తక్షణమే మంజూరు చేసి గిరిజనులకు ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుసుమంచీ, తిరుమలాయపాలెం మండల సభ్యులు ధారావత్ వెంకన్న నాయక్, భాస్కర్, సురేష్, శ్రీకాంత్, శ్రీను, అశోక్,గాంధీ,రఘు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన గ్రామపంచాయతీల నిర్మాణానికి నిధులు విడుదల

**ధర్పల్లి, విశాల భారతి:**జిల్లా పాలన అధికారి, అదనపు జిల్లా పాలన అధికారి ఆదేశానుసారం ధర్పల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మణ్.. నూతన గ్రామ పంచాయతీ సర్పంచులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంజిఎన్ఆర్ఇజిఎస నిధులతో 20లక్షల చొప్పున నూతన భవన నిర్మాణం కోసం నామినేషన్ పద్ధతిలో విడుదల అయిన గ్రామపంచాయతీలు గుడి తండా, మద్దుల తండా, నడిమి తండా, ఎస్ బి తండా, వాడి, అలాగే ట్రైబల్ వెల్ఫేర్ నిధుల నుండి 20 లక్షల చొప్పున గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి టెండర్ పద్ధతిన బేలియా తాండ, ధనం బండ తండా, ఇంద్రనగర్ తండా, మరియా తండా, మోబిన్ సాబ్ తండా, నిధులు మంజూరు కావడం జరిగిందని అన్నారు. కావున సూచించిన గ్రామపంచాయతీలు తక్షణమే నూతన భవన నిర్మాణం చేపట్టాలని ఎంపీడీవో లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీఓ రాజేష్ , సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.




## ట్రాక్టర్ పల్టీ పడి..ఇద్దరు మహిళలు దుర్మరణం

**గరిడేపల్లి, విశాల భారతి :**ట్రాక్టర్ పల్టీ పడి ఇద్దరు మహిళలు చనిపోయారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై పి. వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కల్మల్ చెరువు గ్రామానికి చెందిన ప్రజలు ఆదివారం వనభోజనాలకు వెళ్లారు. వన భోజనాలు ముగించుకొని ఇండ్లకు తిరిగి సాయంత్రం సమయంలో ట్రాక్టర్ లో ఇంటికి వస్తుండగా ట్రాక్టర్ డ్రైవరు తన ట్రాక్టర్ ను అజాగ్రత్తగా నడపడంతో అదుపు తప్పి రోడ్డు పక్కన పొలంలో ట్రాక్టర్ టక్కు పల్టీ కొట్టింది. ట్రక్కులో కూర్చున్న బిల్లా మనీషా(23), కేతేపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన గోలి చంద్రమ్మ(42) లు ఇరువురు ట్రాక్టర్ టక్కు కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. కాగా మీసాల ఫాతిమా, మీసాల సైదులు ఇరువురికీ బలమైన గాయాలు అయ్యాయి. లింగాల మల్లేశ్వరి, దగ్గుపాటి సీతమ్మ, బిల్లా కనకయ్య లకు స్వల్ప గాయాలు అయ్యాయి. మృతురాలు మనీషా కి వరుసకు కొడుకు అయ్యే బిల్లా మహేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. ప్రమాదంలో మరణించిన మనీషాకు ముగ్గురు కూతుళ్లు, చంద్రమ్మకు ఇద్దరు కుమారులు ఉన్నారు.



## భాస్కర్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**మిర్యాలగూడ, విశాలభారతి :**వేములపల్లిమండలం కేంద్రాని కి చెందిన మిర్యాలగూడ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ పుట్టల భాస్కర్ అనారోగ్యంతో చనిపోయారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు వేములపల్లి లోని భాస్కర్ నివాసానికి చేరుకొని వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి ప్రగాడ సంతాపం వ్యక్తం తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ చిట్టి బాబు నాయక్, మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ కట్టా మల్లేష్ గౌడ్, బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు

# బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని చూసి వలసలు

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ, విశాల భారతి:**ప్రజలు ప్రతి పక్షాలను నమ్మరని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం అనంతగిరి మండలం చనుపల్లి గ్రామానికి చెందిన నల్ల భూపాల్ రెడ్డి తో పాటు 100 కుటుంబాలు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. కరుడు గట్టిన కాంగ్రెస్ నాయకులు భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతుండడంతో కాంగ్రెస్ పార్టీ బేజారు అవుతున్నాయని చెప్పారు. దీంతో ఆ పార్టీకి భారీ షాక్ తగులుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీలు ముఖ్యం కాదని, అభివృద్ధి ముఖ్యమని ఆయన



పేర్కొన్నారు. ప్రతి పక్షాలను నమ్మి మోసపొవద్దని కోరారు. ఆ పార్టీలను నమ్మి మోసపోతే గోసపడుతారని ఆయన అన్నారు. అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే తిరిగి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాలని కోరారు. అధికారంలోకి రావడానికి అములు కాని మాటలను చెబుతున్నారని, ఆ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి రమేష్, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంపటి వెంకటేశ్వర రావు, మధుసూదన్, శ్రీనివాస్ గౌడ్, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, మట్టపల్లి సైదులు, ఉప సర్పంచ్ గరిడేపల్లి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు మద్ది ధన్వంత రెడ్డి, పుల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## జిఓ 76 పైన రివ్యూ నిర్వహించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**బెల్లంపల్లి, విశాల భారతి:** బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో G.O నంబర్ 76 పై రెవెన్యూ అధికారులతో బెల్లంపల్లి శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య రివ్యు మీటింగ్ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ అధికారులతో పట్టణంలో జరుగుతున్న అభివృధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.

## ఎంఎస్ ధోని క్రికెట్ అకాడమీ ప్రీమియర్ లీగ్ పోటీలకు రిత్విక్ ఎంపిక

**బెల్లంపల్లి, విశాల భారతి :** ఎం. ఎస్ ధోని క్రికెట్ అకాడమీ (ఎం ఎస్ డి సి ఏ ) స్కూల్ ప్రీమియర్ లీగ్ సీజన్ 1 అండర్ 14 క్రికెట్ పోటీలకు బెల్లంపల్లి పట్టణానికి చెందిన రెడ్డి రిత్విక్ (8) ఎంపికయ్యాడు. ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన పోటీలలో బెల్లంపల్లి శ్రీ చైతన్య విద్యాలయంలో చదువుతున్న రిత్విక్ ఎంతో ప్రతిభ కనబరిచి ఈ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ పోటీలలో ఎం ఎస్ డి సి ఏ హరికేన్స్ జట్టు తరుపున ఆడనున్నాడు. ఈ ప్రీమియర్ లీగ్ ట్రోఫీ కోసం 8 జట్టులు పోటీపడుతున్నాయి. లీగ్ లో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన పది మంది క్రికెటర్లకు పల్లవి ఫౌండేషన్ తరుపున రూ.5 లక్షల ఉపకార వేతనం అందచేస్తారు. అలాగే ధోని అకాడమీలో ఆరు నెలల పాటు ఉచిత శిక్షణ కల్పిస్తామని పల్లవి విద్య సంస్థల సి ఇ ఓ యశస్వీ తెలిపారు.



## దైవ కార్యక్రమాలు విశ్వ శాంతికి దోహదం చేస్తాయి

**ఆమనగల్లు, విశాల భారతి :**దైవ కార్యక్రమాలు విశ్వశాంతికి దోహదం చేస్తాయని డీసీసీబీ డైరెక్టర్, పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, బిఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు పత్య నాయక్ అన్నారు. సోమవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి నూతన గృహ ప్రవేషానికి పలువురు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, సీనియర్ నాయకులు ఉప్పుల రాములు, రూపం



వెంకటరెడ్డి, సయ్యద్ ఖలీల్, వడ్డే వెంకటేష్, పూసల భాస్కర్, రమేష్, శివకుమార్, రమేష్, అల్లాజీ, ఆనంద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణకారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**మహబూబాబాద్/ తొర్రూర్, విశాల భారతి :** రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకారులకు అండగా నిలుస్తోందని స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడు మామిళ్లపల్లి నాగేష్, ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి వెంకన్న అన్నారు. స్వర్ణకార సంఘ భవన నిర్మాణానికి మూడు గుంటల భూమి, రూ. 20 లక్షలు కేటాయించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్ రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా నాగేష్, వెంకన్నలు మాట్లాడుతూ బంగారంతో తయారు చేసిన వస్తువులను వినియోగదారులకు అందించి ప్రజల నమ్మకాన్ని స్వర్ణకారులు కాపాడుకుంటున్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి తో వ్యాపార రంగంలో ఎన్నో మార్పులు వచ్చాయని తెలిపారు. స్వర్ణకారులకు ఎల్లవేళలా అండగా ఉంటామని మంత్రి దయాకర్ రావు భరోసానిచ్చారన్నారు. బీసీలు వెనకబడినవారు కాదని, వెనక్కి నెట్టివేయబడిన వారని వాపోయారు. సీఎం కేసీఆర్ ఈ పదేండ్ల కాలంలో వారి వెనుకబాటుతనాన్ని పోగొడుతున్నారని పేర్కొన్నారు. ఎకరం ధర రూ. 100 కోట్లు పలికే ప్రాంతాల్లో బీసీ కులాలకు ఆత్మగౌరవ స్థలాలను ఇచ్చారని ప్రశంసించారు. తమిళనాడు తరహాలో ఇక్కడా స్వర్ణకార సంక్షేమ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. స్వర్ణకారుల ఆత్మహత్యలు నివారించాలని, కార్పొరేట్ నగల షాపుల వల్ల ఉపాధి కోల్పోతున్న స్వర్ణకారులకు చేయూతనందించాలని పేర్కొన్నారు.పుస్తెలు, మట్టెలు, ప్రధాన ఉంగరాలు, లక్ష్మీదేవి ప్రతిమలు స్వర్ణకారులే చేసే విధంగా ప్రభుత్వం అనుమతులు ఇవ్వా లని కోరారు. వయస్సు మళ్లీన స్వర్ణకారులకు పింఛన్ అందించాలన్నారు. కమ్యూనిటీ భవనానికి స్థలం నిధులు మంజూరు చేయించడం లో సహకరించిన సంఘ గౌరవ సలహాదారు రామసహాయం కిషోర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి పోలోజు బిక్షపతి, నాయకులు తంగేళ్లపల్లి విష్ణు, పానుగంటి శ్రీనివాస్, ఇటికేల శామ్, ఇటికేల రాధాకృష్ణ,గజ్జేల ఉపేంద్ర చారి, పూసల భాస్కర చారి, ఇటికేల వేణు, దాసరోజు రమేష్, మోత్కూరి రాజేందర్, చిట్టిమల్ల కృష్ణయ్య పెండోట కిషన్ తదితరులు పాల్గొన్నారు.







# పీడిత ప్రజల పోరాట గొంతుక గద్దర్

- **కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు**
- **ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో గద్దర్ సంస్మరణ సభ**
- **పాటలతో హోరెత్తించిన నల్లగొండ గద్దర్**

**రామన్నపేట, విశాల భారతి:** గద్దర్ పీడిత ప్రజల పోరాట గొంతుక అని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు అన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ప్రజాయుద్ధ నౌక 'గద్దర్ సంస్మరణ సభ ఆటాపాట' కార్యక్రమం రామన్నపేట పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ తెలుగు ప్రజా సాస్కృతిక ఉద్యమంలో గద్దర్ ది అద్వితీయమైన పాత్ర అన్నారు. ప్రజా సమస్యలను పాటగా మలిచి పాలకులకు వెన్నులో వనుకు పుట్టించిన ప్రజా గాయకుడు అన్నారు. సామ్రాజ్యవాద దోపిడిని,మతోన్మాదాన్ని,అంటరానితనాన్ని,ప్రజావ్యతిరేక విధానాలపై వేలాది పాటలు రాసి పాడి ప్రజలను చైతన్యం చేశాడన్నారు. కళాప్రదర్శనల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజల పక్షాన నిలవడమే గద్దర్ కు మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. భూమి ,భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహోజ్వల పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటం కానీ నేడు మతం పేరుతో చరిత్రను వక్రీకరించే ప్రయత్నం జరుగుతుందన్నారు. బండేనక బండికట్టి అంటూ దొరలు,జాగిర్థార్లు రజాకార్ సైన్యాలకు ఎదురొడ్డి నిలిచిన చరిత్రను మతం పేరుతో వక్రీకరించే బీజేపీ విధానాలను వ్యతిరేకించాలన్నారు. ప్రజలను ఆకట్టుకున్న నల్లగొండ గద్దర్ పాటలు ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన గద్దర్ సంస్మరణ సభకు ప్రముఖ గాయకుడు నల్లగొండ గద్దర్ హాజరై గద్దర్ ను స్మరిస్తూ పాటలు పాడి ఉర్రుతలూగించారు. గద్దర్ స్ఫూర్తితోనే గాయకుడిగా ఎదగడం జరిగిందన్నారు.ప్రజా గాయకుడు గద్దర్ సంస్మరణ సభతో వారి ఆశయాలను ముందుకు తీసుకువేలుతున్న ప్రజానాట్యమండలి కళాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గంటేపాక శివ కుమార్,ఈర్లపల్లి ముత్యాలు,జిల్లా నాయకులు దేశపాక రవి,కందుల హనుమంతు,మద్దూరి ఐలయ్య, మండల అధ్యక్ష,కార్యదర్శులు నకిరేకంటి సురేష్,గంటేపాక శ్రీకాంత్,పండుగ రాజమల్లు,మేకల జలెందర్,సంపత్,వల్లమల్ల నరేష్,మజ్జూరి సాయి,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## 'మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో అన్నదానం'

**కోదాడ, విశాల భారతి:** అమెరికాలో ఉంటున్న పగడాల సుమంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారి తల్లిదండ్రులు ప్రముఖ న్యాయవాది పగడాల రామచంద్రారెడ్డి స్వాతి లు అశోక్ నగర్ లో ఉన్న మానసిక వికలాంగుల ఆశ్రమంలో చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు సందర్భంగా ఇలాంటి అనాధ శరణాలయం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించుకోవలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస యాదవ్, పెండెం వెంకటేశ్వర్లు, రామినేని సత్యనారాయణ, పగడాల చంద్రారెడ్డి, ఇర్ల సాగర్ రెడ్డి, దేశబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి'

**మహబూబాబాద్ /తొర్రూర్, విశాల భారతి :** అంగన్ వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేసి కనీస వేతన చట్టం అమలు చేయాలని యూటీఎఫ్ వరంగల్ రూరల్ మాజీ జిల్లా అధ్యక్షుడు బంధు నారాయణ, సీఐటీయూ జిల్లా నాయకులు జమ్ముల శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బంధు మహేందర్ లు డిమాండ్ చేశారు. తొర్రూర్ పట్టణ కేంద్రంలోనీ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సిఐటియు,ఎఐటియుసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంగన్వాడి తొర్రూరు ప్రాజెక్ట్ సెక్టార్ అధ్యక్షురాలు గండి శైలజ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సిఐటియు, ఏఐటియుసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంగన్వాడీల నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బంధు నారాయణ, జమ్ముల శ్రీనివాస్, బందు మహేందర్ లు మాట్లాడుతూ దేశంలో ఐసిడిఎస్ లు ప్రారంభించి 48 సంవత్సరాలు అవుతుందని రానున్న రెండు సంవత్సరాల కాలంలో అర్ధ శతాబ్ది ఉత్సవాలు జరుపుకోబోతున్న తరుణంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించకుండా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా అంగన్వాడీ ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని వెంటనే వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన చట్ట ప్రకారం 26వేల రూపాయల జీతం అందజేయాలని, పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షల రూపాయలు హెల్పర్లకు ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని, అందజేసే వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలని అన్నారు. 60 సంవత్సరాల తర్వాత అంగన్వాడీ ఉద్యోగులు వాలంటరీ రిటైర్మెంట్ కొడితే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కనిపించాలని ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షల రూపాయలు చెల్లించాలని గత నిబంధనల ప్రకారం పదవ తరగతి అర్హత ఉన్న హెల్పర్లకు ప్రమోషన్లు సౌకర్యం కల్పించాలని అన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు సీనియారిటీని బట్టి వేదనంలో వ్యత్యాసం వర్తింపజేయాలని ఇంక్రిమెంట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. అంగన్వాడి వర్కర్లకు అంగన్వాడీ డ్యూటీ కాకుండా ఐసిడిఎస్ కు సంబంధంలేని పనులను పురమాయిస్తూ అధిక పనిభారాలు మోపుతూ అంగన్వాడి వర్కర్లను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులంతా సంఘటితంగా సమ్మెను జయప్రదం చేసుకోవాలని అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు తలోగ్గకుండా భయపడకుండా సమ్మెను కొనసాగించాలని పోరాటాలతోనే తమ హక్కులను సాధించుకోవాలని అంగన్వాడీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎండి నజీర్, సుమన్ నాయక్, జితేందర్ రెడ్డి, సురేష్, ఏఐటీయూసీ నాయకులు మంగళపల్లి మల్లయ్య, ధర్మారపు ఎల్లయ్య, బిక్షపతి, అంగన్వాడి వర్కర్లు అండ్ హెల్పర్లు సుకన్య, లలిత, మంజుల, సాంబలక్ష్మి, పద్మారాణి, ప్రమీల, మనోధర, సైదాబీ, సురేఖ, రామనసమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు జాతీయ భావాన్ని పెంపొందిస్తాయి

- **ఎన్ఎస్‌యూఐ పనితీరు అభినందనీయం**
- **పంజాల రామాంజనేయులు గౌడ్**

**భువనగిరి టౌన్, విశాల భారతి :** క్రీడలు జాతీయ భావా దిన్ని పెంపొందిస్తాయని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు ఇతర విభాగాల్లో ఆసక్తి,ప్రతిభ కనబరచాలని రాజీవ్ క్రికెట్ ట్రోఫీ 2023 నిర్వహించిన ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ కు అభినందనలు తెలుపుతున్నామని భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ అన్నారు. ఆగస్టు 28వ తేదీన భువనగిరి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాల మైదానంలో భారత జాతీయ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన రాజీవ్ క్రికెట్ ట్రోఫీ 2023 ఫైనల్ మ్యాచ్ సందర్భంగా చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పంజాల రామాంజనేయులు గౌడ్ ముందుగా ఫైనల్ కు చేరుకున్న టైమ్స్ జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల క్రీడాకారులను పరిచయం చేసుకొని తాసు వేసి పోటీని ప్రారంభించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ ఒకవైపు విద్యార్థి సమస్యలపై పోరాడుతూనే మరోవైపు విద్యార్థుల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడం కోసం ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని భవిష్యత్తులో వారు నిర్వహించే అన్ని కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని పోటీలు ఆశాంతం శాంతియుత వాతావరణంలో పండుగ వాతావరణంలో సోదర భావంతో నిర్వహించడం అభినందనీయమని క్రీడలలో గెలుపోటములు సహజమని క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు మంగ ప్రవీణ్, సీనియర్ నాయకులు బండారు ఆగమయ్య గౌడ్, దర్గాయి హరిప్రసాద్, పోటోల శ్యామ్ గౌడ్,ఎండీ అవెస్ చిస్తీ, పంజాల వెంకటేష్ గౌడ్, నిర్వాహకులు ఎండీ షరీఫ్, పాండాల శరత్, ఎండీ మసూద్, జిల్లా కార్యదర్శులు రేగు రమేష్, రవీందర్ నాయక్, ఎడుమేకల మహేష్, అవినాష్, ఉదయ్,బన్నీ తదితరులు పాల్గొన్నారు.




# మెరుగైన సేవలందిస్తున్న యూనియన్ బ్యాంక్

- **యూనియన్‌బ్యాంక్ సీజీఎం కారే భాస్కర్ రావు**

**కోదాడ, విశాల భారతి:** కోదాడ పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని బ్యాంక్ జోనల్ హెడ్ చీఫ్ జనరల్ మేనేజర్ కారే భాస్కర్ రావు, జనరల్ మేనేజర్ ఎం రవీంద్ర బాబు అన్నారు. యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ ను సోమవారం నూతన ప్రాంగణంలోకి మార్పు చేశారు. డిఎస్పి ప్రకాష్ , పట్టణ సీఐ రాము, ప్రముఖ వైద్యుల సుబ్బారావు చేతుల మీదుగా కొత్త బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ బ్యాంక్ గత చరిత్ర గురించి వివరించారు. ఖాతాదారుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ఋణ, డిపాజిట్ పథకాలను బ్యాంక్ అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే మారుతున్న ఆర్థిక వ్యవస్థలో ఖాతాదారుల అవసరాలను గుర్తించి వారికీ మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం పట్టణంలోని ఖాతాదారుల కోసం కస్టమర్ ఔట్రీచ్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రస్తుతం ఖమ్మం రీజినల్ ఆఫీస్ మొత్తం 3000 కోట్లకు పైగా డిపాస్పిట్స్ కలిగి 5000 కోట్లకు పైగా ఋణాలు ఇచ్చినట్లు తెలిపారు. బ్యాంక్ ఎల్లప్పుడూ ఖాతాదారుల ఉన్నతి కోసమే పని చేస్తుంది అని అన్నారు. బ్యాంక్ ఆధ్వర్యంలో యూనియన్ వారి శక్తి, స్వయం సేవ సంఘాలతో మహిళలకు ఋణాలను అందచేయడంతో పాటు వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకు వివిధ కార్యక్రమాలను చేపడుతున్నాం అని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్వయం సేవ సంఘాలకు 20 కోట్ల ఋణాలు, ఇతర ఖాతాదారులకు 50 కోట్ల రూపాయల గృహ, బంగారం, పారిశ్రామిక, వ్యవసాయ ఋణాలను మంజూరు చేశారు . రైస్ మిల్లులకు వారి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక పథకాల ద్వారా ఋణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ రవీంద్ర, బ్రాంచ్ మేనేజర్ సౌజన్య, డిప్యూటీ రీజినల్ హెడ్ ప్రకాష్ బాబు, డిప్యూటీ రీజినల్ హెడ్ సుందర కృష్ణ , అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జేవీ రావు, బ్యాంక్ మేనేజర్ లు, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మహబూబాబాద్/తొర్రూర్, విశాల భారతి:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ పీ. సరస్వతి అన్నారు.ఐదు,ఏడవ,తొమ్మిది, పదిహేను వార్డులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను అరికట్టడానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు వార్డుల వారిగా ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెజ్ నాన్ వెజ్ మార్కెట్ పరిశీలించి మార్కెట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కుళ్లిపోయిన కూరగాయలను కంపోస్ట్ షెడ్డు కు తరలించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పార్క్ సందర్శించారు. పార్క్ లో ఉన్న చెత్తాచెదారాన్ని సిబ్బందితో తీయించారు. కూలిన గోడ నిర్మాణాన్ని పరిశీలించి నిర్మాణం చేయవలెనని మేనేజర్ కు ఆదేశించారు. అనంతరం కోర్టు పరిసర ప్రాంతాలను పరిశీలించి శానిటేషన్ నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి ముందల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా అందించే త్రాగు నీటిలో కలుషితం లేకుండా గేట్ వాళ్లను మరమ్మత్తులు చేసి గేట్ వాల్ లీకు కాకుండా ప్యాకింగ్



తాడు చుట్టాలన్నారు. సహజంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తడి చెత్త పొడి చెత్త. వేరుచేసి మున్సిపల్ బండికి అందించాలన్నారు. సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ బ్యాన్ ప్రతి ఒక్కరూ క్లాత్ బ్యాగ్ ను ఎవరైతే ప్లాస్టిక్ వినియోగించినట్లయితే జరిమానా విధించబడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి.వార్డ్ ఆఫీసర్లు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కులవృత్తులకు పెద్దపీట వేస్తున్న కేసీఆర్

**మంత్రి ఎర్రబెల్లి సహకారంతో గొర్రెల పంపిణీ**

**మహబూబాబాద్ / తొర్రూర్, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తులకు పెద్దపీట వేసి ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమని, గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో గొర్రెల పంపిణీ పథకం చేపట్టిందని కర్కాల ఉపసర్పంచ్ పసులాది వెంకన్న అన్నారు. తొర్రూరు మండలం కర్కాల గ్రామంలో ఇటీవల గొల్ల కురుమ లబ్ధిదారులు 20 మంది డిడిలు కట్టగ 12 మంది గొల్ల కురుమ లబ్ధిదారులకు 12 యూనిట్లు అందజేశారు. ఈ సందర్భంగా పసులాది వెంకన్న మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో 12 మంది గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందజేయాలనే లక్ష్యంతోనే అనేక ప్రజాకర్షణ పథకాలను ప్రవేశపెడుతున్న ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. గొల్ల కురుమలంతా కేసిఆర్ ప్రభుత్వాన్ని పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్ రావును గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ వెంకన్న, నాయకులు నిమ్మల ఐలయ్య, ఉడత లింగమల్లు, ఉడత జంపయ్య, వల్లాల యాకయ్య, వల్లాల వెంకన్న, మురళి, గొల్ల కురుమ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- **నల్గొండ ఎస్పీ అపూర్వరావు**
- **బాధితులకు వెంటనే న్యాయం జరిగే విధంగా పనిచేయాలి**
- **పోలీస్ గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ**

**నల్లగొండ, విశాల భారతి :** ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా యస్.పి కె.అపూర్వ రావు ఐపిఎస్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి అపూర్వ రావు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ఎంబీబీఎస్ సీటు రావడం అభినందనీయం

**జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్కోదాడ, విశాల భారతి:** కోదాడ సీనియర్ జర్నలిస్ట్ ఏబీఎన్ విలేకరి పిడమర్తి గాంధీ కుమారుడు పిడమర్తి రంజిత్ కు ఎంబీబీఎస్ సీటు రావడం అభినందనీయమని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. సూర్యాపేట జిల్లా కార్యాలయంలో రంజిత్ ను ఘనంగా సన్మానించారు. కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అవరోధించోచ్చని పేర్కొన్నారు. గత పదిహేను ఏళ్లగా తండ్రీ గాంధీ సమాజానికి సేవ చేస్తున్నట్లు



గుర్తుచేశారు. వైద్య విద్య అభ్యసించి పుట్టిన ఊరికి మంచి పేరుతేవలన్నారు.



# 2024 లో పుష్ప-2

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప ది రైజ్.. ఎంతటి సంచలన విజయం సాధించిందో ప్రత్యేకంగా గుర్తు చేయాల్సిన అవసరం లేదు. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది పుష్ప. అల్లు అర్జున్ కెరీర్ లోనే అతిపెద్ద విజయంగా నిలవడంతోపాటు.. తనకు జాతీయస్థాయి అవార్డు తెచ్చి పెట్టిన చిత్రంగా పుష్ప నిలిచింది. దీంతో దీనికి సీక్వెల్ గా తెరకెక్కుతోన్న పుష్ప ద రూల్ చిత్రం పై భారీ అంచనాలు పెరిగాయి. ఎప్పుడెప్పుడు ఈ సినిమా విడుదలవుతుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు చిత్ర యూనిట్ గుడ్ న్యూస్ అందించింది. సోమవారం పుష్ప 2 విడుదల తేదీని ప్రకటించారు. 2024 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. ఇప్పటికే విడుదలైన వేర్ ఇస్ పుష్ప వీడియో సినిమాపై అంచనాలు పెంచింది.



# ఛాంగురే బంగారురాజా ని ప్రేక్షకులు ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు

మాస్ మహారాజా రవితేజ ప్రొడక్షన్ బ్యానర్ ఆర్‌టి టీమ్‌వర్క్స్ మరో కాన్సెప్ట్ బేస్డ్ చిత్రం 'ఛాంగురే బంగారురాజా' తో రాబోతోంది. సతీష్ వర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఫ్రేమ్ బై ఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి రవితేజ నిర్మిస్తున్నారు. 'C/o కంచరపాలెం', 'నారప్ప' ఫేమ్ కార్తీక్ రత్నం హీరోగా నటిస్తుండగా, గోల్డీ నిస్సీ హీరోయిన్. రవిబాబు, సత్య ఈ చిత్రంలో ఇతర ప్రధాన తారాగణం. శ్వేత కాకర్లపూడి, షాలిని నంబు ఈ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్స్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ వచ్చింది. సెప్టెంబర్ 15న వినాయక చవితి సందర్భంగా 'ఛాంగురే బంగారురాజా' ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. మాస్ మాస్ మహారాజా రవితేజ ముఖ్య అతిధిగా హాజరైన ఈ వేడుకగా గ్రాండ్ గా జరిగింది. హీరో శ్రీ విష్ణు, దర్శకులు హరీష్ శంకర్, అనుదీప్, కృష్ణ చైతన్య, సందీప్ రాజ్, వంశీ, వెంకటేష్ మహా, నిర్మాత శరత్ మరార్, వివేక్ కూచిభొట్ల, ఎస్కేఎన్.. తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ప్రీరిలీజ్ ఈవెంట్ లో సినిమా ట్రైలర్ ని లాంచ్ చేశారు. హిలేరియస్, యంగేజింగ్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో కూడిన ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచింది. ప్రీరిలీజ్ ఈవెంట్ లో మాస్ మహారాజా రవితేజ మాట్లాడుతూ.. ముందుగా 'ఛాంగురే బంగారురాజా' టైటిల్ నాకు విపరీతంగా నచ్చేసింది. సతీష్ కథ చెబుతున్నపుడు దర్శకుడు పాత వంశీ గారు గుర్తుకు వచ్చారు. ఆయనతో ఔను వాళ్లిద్దరూ ఇష్టపడ్డారు సినిమా చేశాను. అలాంటి హ్యూమర్, ఈస్ట్ గోదావరి వెటకారం, కథ ఇవన్నీ నాకు బాగా నచ్చాయి. తర్వాత ఛాంగురే బంగారురాజా' పేరు మరింతగా నచ్చింది. మా ప్రొడక్షన్ టీం సినిమాకి కావాల్సింది సమకూర్చారు. ఈ సినిమా విజయం సాధించి వారికి కూడా మంచి పేరు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ సినిమా వరకూ ఇందులో పని చేస్తున్న సాంకేతిక నిపుణుల పేర్లు ఎవరికీ తెలియకపోవచ్చు. కానీ ఈ సినిమా తర్వాత వీరి పేర్లు మోతమ్రోగిపోవాలని కోరుకుంటున్నాను. ఇందులో రవి, ఎస్తర్ ట్రాక్ నాకు చాలా నచ్చింది. అలాగే ఇందులో చాలా ఎంజాయ్ చేసిన పాత్రలు సత్య, నిత్య. కార్తిక్, గోల్డీ కెమిస్ట్రీ కూడా బాగా ఎంజాయ్ చేస్తారు. కార్తిక్ ఇందులో చాలా ఎంటర్ టైనింగ్ రోల్ చేశాడు. చాలా అద్భుతంగా చేశాడు. టీం అందరికీ ఆల్ ది బెస్ట్. సెప్టెంబర్ 15న ఖచ్చితంగా సినిమాని ఎంజాయ్ చేస్తారని నమ్ముతున్నాను'' అన్నారు.



# 'మార్క్ ఆంటోని' ప్రతీ ఒక్కరికీ నచ్చుతుంది

విశాల్ హీరోగా, రీతూ వర్మ హీరోయిన్‌గా నటించిన చిత్రం 'మార్క్ ఆంటోని'. పాన్ ఇండియా మూవీగా రూపొందిన ఈ సినిమాను మినీ స్టూడియో బ్యానర్‌పై అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో ఎస్.వినోద్ కుమార్ నిర్మించారు. ఇక ఈ చిత్రంలో మరో పాపులర్ నటుడు ఎస్.జె.సూర్య కీ రీల్ పోషించారు. ఈ సినిమాలో విశాల్ తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేయగా తెలుగు నటుడు సునీల్, తమిళ దర్శకుడు సెల్వ రాఘవన్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. సెప్టెంబర్ 15న రిలీజ్ కాబోతోన్న ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో నితిన్ మాట్లాడుతూ.. 'మార్క్ ఆంటోని ఫస్ట్ లుక్, టీజర్, ట్రైలర్ అన్నీ క్రేజీగా ఉన్నాయి. సినిమా కచ్చితంగా సక్సెస్ అవుతుంది. అధిక్ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించాడు. సూర్య గారు నటుడిగా, దర్శకుడిగా నాకు చాలా ఇష్టం. అభినయ ఎంతో మందికి స్ఫూర్తి. ఆమె నుంచి మనం ఎంతో నేర్చుకోవాలి. సునీల్ అన్న ఎలాంటి పాత్రకైనా న్యాయం చేస్తుంటారు. విశాల్ నాకు మంచి స్నేహితుడు. ఆయన నటించే సినిమాలన్నీ హిట్ అవ్వాలని అనుకుంటాను. ఈ మూవీతో ఆయన మరో స్థాయికి వెళ్లాలి. సెప్టెంబర్ 15న రాబోతోన్న మార్క్ ఆంటోని పెద్ద హిట్ కాబోతోంది' అని అన్నారు. హీరో విశాల్ మాట్లాడుతూ.. 'నాకు ఈ స్టేట్‌లో నితిన్ తమ్ముడిలాంటి వాడు. రానా, నితిన్‌లతోనే నేను ఎక్కువగా ఉంటాను. నితిన్ నాకు దొరకడం గిఫ్ట్. గెస్టుగా పిలిచా, కానీ నేను టైం ఇవ్వకపోయినా.. నాకోసం వచ్చాడు. నితిన్ సక్సెస్ గ్రాఫ్ చూస్తే నాకు ఆనందంగా ఉంటుంది. ఈ ఈవెంట్‌కు నితిన్ రావడం హ్యాపీగా ఉంది. టీం అంతా కలిసి కష్టపడటం వల్లే ఈ చిత్రం ఇంత బాగా వచ్చింది. రెండున్నర గంటలు నవ్వుకునేలా సినిమా ఉంటుంది' అని అన్నారు.



# డెవిల్ ఫస్ట్ లుక్



వైవిధ్యమైన సినిమాలను చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్. ఆయన కథానాయకుడిగా నటిస్తోన్న లేటెస్ట్ పీరియాడిక్ స్పై థ్రిల్లర్ 'డెవిల్'. 'ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్' ట్యాగ్ లైన్. ఈ మూవీలో కళ్యాణ్ రామ్ జోడీగా సంయుక్త నటిస్తోంది. సెప్టెంబర్ 11 ఆమె పుట్టినరోజు సందర్భంగా డెవిల్ చిత్రంలో సంయుక్త పోషించిన నైషధ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. పోస్టర్‌ను గమనిస్తే.. కొబ్బరికాయ, పువ్వులు అన్నింటినీ తీసుకుని గుడిలో పూజకు వెళుతున్న అమ్మాయిగా ప్లెజంట్ లుక్‌లో సంయుక్త ఆకట్టుకుంటోంది. పాన్ ఇండియా లెవల్లో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో డెవిల్ సినిమాను నవంబర్ 24న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. 'డెవిల్' చిత్రంలో ఎవరికీ అంతు చిక్కని ఓ రహస్యాన్ని ఆయన ఛేదించే బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్‌గా నందమూరి కళ్యాణ్ రామ్ ఆకట్టుకోబోతున్నారు. గత ఏడాది తెలుగు సినీ ఇండస్ట్రీలో వన్ ఆఫ్ బిగ్గెస్ట్ హిట్ మూవీగా నిలిచిన 'బింబిసార'తో మెప్పించిన కళ్యాణ్ రామ్ ఈ ఏడాది 'డెవిల్'తో మెప్పించటానికి రెడీ అవుతున్నారు.

# భారీ హిందీ చిత్రంలో శోభిత ఛాన్స్

తెలుగు అమ్మాయిలకు హీరోయిన్స్ గా అవకాశాలు రావడమే గగనం గా మారిన ఈ సమయంలో శోభిత దూళిపాళ బాలీవుడ్ తో పాటు టాలీవుడ్, కోలీవుడ్ లో కూడా సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. శోభిత నిజంగానే తెలుగు అమ్మాయా అనే అనుమానం చాలా మందికి కలుగుతుంది. తాజాగా మరో భారీ హిందీ చిత్రంలో శోభిత ఛాన్స్ దక్కించుకున్నట్లుగా సమాచారం అందుతోంది. శోభిత తాజాగా ఒక చిట్ చాట్ లో తన మనసులోని విషయాలను చెప్పేసింది. కెరీర్ పరంగా సంతృప్తిగా ఉన్నారా అంటే.. మనసుకు నచ్చిన పాత్రల్లో నటించే అవకాశాలు రాకున్నా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నాను అన్నట్లుగా చెప్పకొచ్చింది. ఆమె సమాధానంతో కెరీర్ లో ఏదో అసంతృప్తి ఆమెకు ఉన్నదా అన్నట్లుగా కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ? ఎప్పుడు కూడా బిజీగా ఉండాలి, వరుసగా సినిమాలు చేయాలని నేను అనుకోవడం లేదు. వచ్చిన ప్రతి ఒక్క పాత్రను, సినిమాను చేయాలని నేను ఎప్పడు కూడా కోరుకోను. కోరుకున్న ఆఫర్లు దక్కితే నేను ఎప్పుడు కూడా కరణ్ జోహార్, ఫరాఖాన్ వంటి స్టార్స్ సినిమా ల్లోనే నటించాలని కోరుకునేదాన్ని అన్నట్లుగా పేర్కొంది. చాలా సినిమా ల్లో పాత్రలను శోభిత మనసు చంపుకుని నటిస్తుందేమో అన్నట్లుగా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మనసుకు నచ్చే పాత్రలు రావడం లేదని ఆమె చెప్పకనే చెప్పింది. అలాంటి పాత్రల్లో నటించడం ద్వారా మనసు చంపుకున్నట్లే అవుతుంది కదా అన్నట్లుగా కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి శోభిత కెరీర్ పరంగా మంచి జోష్ లో ఉంది. అయినా కూడా మంచి పాత్రలు, సినిమా ల్లో నటించే అవకాశాలు ఎక్కువగా రావడం లేదు అన్నట్లుగా వ్యాఖ్యలు చేసింది. ఈమె పోషించిన పొన్నియిన్ సెల్వన్ లోని పాత్ర ఇంకా మేడ్ ఇన్ హెవన్ సిరీస్ లోని పాత్రల పట్ల సంతృప్తిగా ఉన్నట్లు పేర్కొంది. ఇతర సినిమాలు, పాత్రల విషయంలో ఆమె పెద్దగా సంతోషంతో ఉన్నట్లుగా అనిపిస్తుంది.

# మంత్ ఆఫ్ మధులో నిజాన్ని నిజాయితీగా చెప్పాం



డిఫరెంట్ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్న నవీన్ చంద్ర, మంచి సినిమాల ఎంపికలో పేరుపొందిన స్వాతి రెడ్డి 'మంత్ ఆఫ్ మధు'లో కలిసి నటిస్తున్నారు. గతంలో విమర్శకుల ప్రశంసలు పొందిన భానుమతి & రామకృష్ణ చిత్రాన్ని అందించిన దర్శకుడు శ్రీకాంత్ నాగోతి ఈ చిత్రానికి రచన, దర్శకత్వం వహించగా, యశ్వంత్ ములుకుట్ల క్రిషివ్ ప్రొడక్షన్స్, హ్యాండ్‌పిక్డ్ స్టోరీస్ బ్యానర్‌పై దీనిని నిర్మిస్తున్నారు. సుమంత్ దామ సహ నిర్మాతగా, రఘువర్మ పేరూరి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 'మంత్ ఆఫ్ మధు' అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే ఒక యూనిక్ రిలేషన్ షిప్ డ్రామా. నవీన్ చంద్ర, స్వాతిల ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ ప్రధాన హైలైట్‌లలో ఒకటిగా ఉంటుంది. ఈ సినిమా టీజర్, ఫస్ట్ సాంగ్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ రోజు, మేకర్స్ చిత్రం విడుదల తేదీని అనౌన్స్ చేశారు. మంత్ ఆఫ్ మధు అక్టోబర్ 6న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో నవీన్ చంద్ర, స్వాతి అందంగా కనిపించారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ప్రెస్ నిర్వహించింది. ప్రెస్ మీట్ లో స్వాతి రెడ్డి మాట్లాడుతూ.. 'మంత్ ఆఫ్ మధు' లో మాకు తెలిసిన నిజాన్ని నిజాయితీగా చెప్పాం. మనకు చిన్నప్పుటి నుంచి ఎదో చెప్తారు, ఎదో నమ్ముతాము. కానీ రియల్ లైఫ్ డిఫరెంట్ గా వుంటుంది. దర్శకుడే ఈ కథ రాశారు. ఇది ఫిమేల్ సెంట్రిక్ సినిమా కాదు. అలాగే బాధ పడే సినిమా కూడా కాదు. ధైర్యం ఇచ్చే సినిమా. అక్టోబర్ 6న మీ ముందుకు వస్తోంది. నవీన్ తో పాటు అందరికీ థాంక్స్. నన్ను గుర్తుపెట్టుకొని ఇంత ప్రేమ ఇస్తున్నందుకు అందరికీ ధన్యవాదాలు'' తెలిపారు.

# కోట బొమ్మాళి PS నుంచి మొదటి పాట

తెలుగులో అనేక సినిమాలు నిర్మించి సూపర్ హిట్లు, బ్లాక్ బస్టర్లు అందుకుంది గీతా ఆర్ట్స్ 2 సంస్థ. GA2 పిక్చర్స్ బ్యానర్ ద్వారా భలే భలే మగాడివోయ్, గీత గోవిందం, టాక్సీవాలా, ప్రతి రోజు పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ లాంటి సినిమాలు నిర్మించగా కొన్ని ఇతర భాషలు సినిమాలను కూడా తెలుగులో రిలీజ్ చేసి సక్సెస్ లనుఅందుకున్నారు.తాజాగా మలయాళ సూపర్ హిట్ నాయాట్టు కి రీమేక్ గా కోట బొమ్మాళి పిఎస్ పేరుతో తెలుగులో విడుదల చేస్తున్నారు.ఈ సినిమాకి నిర్మాతలుగా బన్నీ వాస్, విద్యా కొప్పినీడి వ్యవహరిస్తున్నారు. శ్రీకాంత్ మేక ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రత్యేక పాత్రలో నటిస్తోంది. రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మోషన్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. ఇప్పుడు కోట బొమ్మాళి PS మ్యూజిక్ ప్రమోషన్లను ప్రారంభించారు మేకర్స్. సోమవారం మొదటి పాటను విడుదల చేశారు. ఇప్పటికే హుక్ స్టెప్ ద్వారా విడుదల చేసిన పాట ప్రోమోకు మంచి రెస్పాన్స్ వచ్చింది. లింగి లింగి లింగిడి అంటూ సాగిన శ్రీకాకుళం మాస్ జానపద పాటకు రేలారే ఫేమ్ పి.రఘు సాహిత్యం అందించడంతోపాటు స్వయంగా పాడిన తీరు అందర్నీ ఆకర్షిస్తుంది. ఈ పాటతో సినిమాపై అంచనాలు తిరుగుతున్నాయి. జోహార్, అర్జున ఫాల్గుణ వంటి చిత్రాలతో దర్శకుడిగా గుర్తింపునందుకున్న తేజ మార్ని ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.